# అధికారులకు వైసీపీ కార్యకర్తల పై వివక్ష తగదు

### మండల అధికారులకు ఎమ్మెల్యే తాటిపర్తి హెచ్చరిక

**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 16**

మండలంలోని అధికారులు వైసిపి కి చెందిన చిన్న ఉద్యోగుల పై వివక్ష తగదని, ఇప్పటినుండి వివక్ష చూపితే చర్యలు తీసుకుంటామని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ హెచ్చరించారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎంపిపి కందుల.వెంకటయ్య అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తాటిపర్తి.చంద్రశేఖర్ మాట్లాడుతూ, మండలంలోని అధికారులు తమ పార్టీకి చెందిన చిన్న ఉద్యోగులు,డీలర్ల ను ఫోన్లు చేసి రాజీనామాలు చేయాలని లెదుకుంటే వారిపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని,ఇది మంచి పద్ధతి కాదన్నారు. వారు స్వచ్చందంగా రాజీ నామా




తప్ప,వారిపై ఒత్తిడి తెచ్చి బెదిరించి రాజీ నామా చేయించడం చట్ట విరుద్ధమన్నారు.కొన్ని ఏండ్ల నుండి పని చేస్తూ కుటుంబ పోషణ కోసమే పనిచేస్తున్న పేదల పై వివక్ష చూపవద్దని ఆయన ఆయన అన్నారు. అధికారులు పార్టీలకతీతంగా ప్రజలకు

తరువాయి 4లో..

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు




# నివాసాలమధ్య మురికి నీరు

- వ్యాధులకు ఆలవాలం ఈమురికి
- దోమల ఉత్పత్తి
- కేంద్రంగా ఈమురికి
- మంచినీటి బోరు మురికి నీటిమద్యే
- ఇబ్బందులత్తో బురుజుపల్లి వాసులు
- అధికారులు చేసి పోతారేకాని ఒరగ పెట్టిందిలేదు
- ఆప్రాంత ప్రజల గోడు

**గిద్దలూరు పెన్ పవర్ జులై 16**

గిద్దలూరు మండలం బురుజుపల్లి గ్రామంలో నివాస గృహాల మధ్యలో నీటి మడుగు దీన్ని చూసి ఎవరైనా కొనేరను కుంటే పొరపాటే ంఇది సైడు కాలువలు లేక సి సి రోడ్డుపై చేరిన మురికి నీరు ఇది ఎండలకు ఎండదు ఎప్పుడు నీరు రోడ్ మీదనే ఉంటుంది ఇచ్చటనే పోలేరమ్మ ఆలయం నిర్మాణం జరుగుతుంది ఈనీరు ఎవరైనా కొత్తవారు చూస్తే కొనేరనుకుంటారు కానీ మురికినీరే సైడ్ కాలువ లేకపోవటం వలన పరిసర ప్రాంతాల్లో ని మురికి నీరు అక్కకి చేరి ఎటూ పోను తావులేక నివాసాలమధ్య నిలిచిపోయాయి దాంతో మురికి వలన దోమల ఉత్పత్తి కేంద్రంగా తయారైంది. ఇందులో ఉత్పత్తి అయిన దోమలు రాత్రి వేళల్లో నిద్ర లేకుండా

4

### బెదిరింపులు, దాడులకు

# బెదిరేది లేదు

- నిజాయితీ పరులైతే 2021 నుండి నేటి వరకు శ్వేత పత్రం విడుదల చెయ్యాలి
- రౌడీ షీటర్ అయితే అవినీతిని ప్రశ్నించకూడదా?
- నీతిపరులైతే నాతో రాయభారాలు ఎందుకు చేశారు?
- ప్రజలు భారీ మెజారిటీ ఇచ్చింది అవినీతి లో అగ్రగామి కోసమా?
- సింగరాయకొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ పై
- ఆరోపణ అస్త్రాలు సంధించిన జన సైనికులు



**సింగరాయకొండ, పెన్ పవర్ జులై 16:**

సింగరాయకొండ గ్రామ పంచాయతీ లో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలపై చేస్తున్న పోరాటాన్ని బెదిరింపులు, దాడులకు భయపడి వదిలి పెట్టేది లేదని జనసేన కొండపి నియోజకవర్గం నాయకులు స్పష్టం చేశారు. మంగళ వారం సింగరాయ కొండ జనసేన కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జన సేన నాయ కులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయినాబత్తిన రాజేష్ మాట్లాడుతూ మూడు సంవత్స రాలుగా సింగరాయకొండ గ్రామ పంచాయతీ లో చేయుచేడుకున్న

తరువాయి 4లో..




# అధ్వానంగా మారిన రోడ్డు!!

### సాక్షాత్ నగర పంచాయతీ చైర్మన్ ఇలాక రాడ్

**గిద్దలూరు పెన్ పవర్ జులై 16**

గిద్దలూరు నగర పంచాయతీ లోని పాముల పల్లె రోడ్డు పాత సత్యనారాయణ సినిమా టాకీస్ ప్రక్కన సిమెంట్ రోడ్ , డ్రైనేజ్ కాలువలు లేక పోవడం తో చిన్నపాటి వర్షానికి రోడ్డు మొత్తం బురద మయమై పోతుంది నీరు నీరు రోడ్డు పై చేరటం తో పాచి పట్టి అస్తవ్యస్తంగా మారింది. చిన్నపాటి వర్షానికి రోడ్డు మొత్తం బురదమయంగా మారి వర్షపు నీరంతా దాదాపుగా నెల రోజులు పాటు రోడ్లపై నిల్చడం వలన అక్కడ దుర్గంధ పు వాసనలు

తరువాయి 4లో..





### వెంకటాపురంలో

# నీటి ఎద్దడి

- గుక్కెడు నీటి కోసం అష్టకష్టాలు
- పిల్లలు సైతం సైకిళ్ల పై బిందెలతో
- పోలేరమ్మ దేవస్థానం డిపబోరే గతి

**గిద్దలూరు పెన్ పవర్ జులై 16**

గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామ పంచాయతీ లోని వెంకటాపురం గ్రామం ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని బోర్లలో నీటిమట్టం పడిపోవడంతో గ్రామం కు కొద్ది దూరంలో ఉన్నబోరే దిక్కయింది దూరం మైన ఈ బోరు వద్దకు పిల్లా పాపాలతో వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు వెంకటాపురం గ్రామ సమీపంలో రోడ్ ప్రక్కన పోలేరమ్మ ఆలయాన్ని

తరువాయి 4లో..

# కొండెక్కిన కూరగాయలు

- దిగిరాని ధరలు
- -అన్ సీజన్, సీజన్లోనూ మండిపోతున్న కూరగాయల ధరలు
- ఃఆకాశంలో చిక్కుళ్లు, బీన్స్, కాకర, టమాటా, క్యారెట్, క్యాలీఫ్లవర్

**కందుకూరు పెన్ పవర్, జూలై 16**

పెరుగుతున్న నిత్యవసర ధరలతో సామాన్యులు అల్లాడిపోతున్నారు. కందుకూరు మార్కెట్లో ఏ వస్తువు టచ్ చేసినా భగ్గుమంటున్న ధరలతో ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయి. పప్పు నుంచి

తరువాయి 4లో..




### బదిలీపై వెళ్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌కి

# ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పెరేడ్ నిర్వహించిన జిల్లా పోలీస్ శాఖ

- ఎస్పీ ని భుజాలపై ఎక్కించుకొని తమ అభిమానాన్ని చాటుకున్నా పోలీస్ అధికారులు.
- ప్రజలు, పోలీసు యంత్రాంగం అందించిన సహకారం మరవలేను: జిల్లా ఎస్పీ

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 16:**

బాపట్ల జిల్లాకు మొట్టమొదటి ఎస్పీ గా బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాల 4 నెలల పాటు జిల్లా ప్రజలకు ఉత్తమ పోలీస్ సేవలు అందించి ప్రజలచే మన్ననలు పొంది సాధారణ బదిలిలో భాగంగా విజయ నగరం జిల్లాకు ఎస్పీ గా వెళ్తున్న వకుల్ జిందాల్ పోలీసు అధికారులు జూలై 16న మంగళవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వర్షాన్ని సైతం లెక్క చెయ్యకుండా ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పెరేడ్ నిర్వహించారు. ముందుగా ఎస్పీ పెరేడ్ కమాండర్ గా వ్యవహరించిన మౌలుద్దీన్ నుండి గౌరవవందనం స్వీకరించి, ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పెరేడ్ పరిశీలన చేసినారు. అనంతరం ప్లటూన్ ల వారీగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించినారు. తదుపరి పోలీస్ అదికారులు ఎస్పీ గారిని పూలమాలలుగజామాలలతో, దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించారు. సత్కార కార్యక్రమం ముగిసిన అనంతరం సిబ్బంది నుండి ఆత్మీయ వీడ్కోలు తీసుకున్నారు. అనంతరం పోలీస్ అదికారులు

తరువాయి 4లో..

## మూడవ పేజీ తరువాయి

# నివాసాలమధ్య మురికి నీరు

చేస్తున్నాయని'పగటి పూట ఇంటి బయట కూర్చోవాలంటే దుర్వాసనలు వేదజల్లుతున్నాయని ఆప్రాంత వాసులు వాపోతున్నారు మురికి వలన దోమల బారిన పడి రోగాల బారినపడి ఆసుపత్రుల పాలౌతున్నామని ఆప్రాంత వాసులు వాపోతున్నారు ఎందరో అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమన్నారు ఇక ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఈరొచ్చు దోమల మధ్యనే జీవనం సాగిస్తున్నామన్నారు మురికినీరు ఎప్పటికి తొలగి పోతుందో మా జీవితాలు ఎప్పుడు మెరుగు పాడతాయో యని అసహనం వ్యక్తంచేశారు దోమల కాటుకు గురై రోగాల బారినపడి నిత్యం ఆసుపత్రికి వెళ్ళాసిందే నని వాపోతున్నారు ఇదిలా ఉండగా అదే ప్రాంతంలో రోడ్ సమీపంలో నీటి బోరు కూడా మురికి మధ్యలోనే ఉందని మురికి నీరు బోనులోకి వెళుతూ బోరు వేస్తే మురికి నీరే వస్తుందని ఈ నీరు వాడితే శరీరం జిల వేస్తుందని ఈదుస్థితిని పట్టించుకునే నాధుడే లేదని బురుజుపల్లి గ్రామస్తులు వాపోయారు విధిలేక కష్టమైన ఈనీటినే వాడుకోవాల్సి వస్తోందని ఇక వేరే ప్రత్యామ్నాయం లేదని మహిళలు వాపోతున్నారు నీళ్ల కోసం బోరు వద్దకు వెళ్లిన నీళ్ల మాట దేవుడెరుగు అక్కడా దోమలే నన్నారు ఇప్పటికైనా అధికారులు స్పదించి తమ కష్టాలు తీర్చాలని బురుజుపల్లి వాసులు కోరుతున్నారు ఇదిలావుండగా మండల లోని కంచిపల్లి గ్రామంలో సచివాలయం ఎదుటే రోడ్డు వర్షానికి దెబ్బతిని గొయ్యి ఏర్పడి మురికి నీరు చేరింది ఏ పాటివర్షం వచ్చినా మురికి నీరు ఆగుంటలో చేరి దోమలకు ఆలవాలంగా మారింది గ్రామంలో కి వెళ్లాలంటే మోకాటిలోతు ఆమురికి నీటిలో నడుచుకుంటూ వెళ్లాల్సిందే ఈ నీటిమడుగు గ్రామ మొదట్ల సచివాలయం ఎదురుగా నే ఉన్నా సచివాలయ సిబ్బంది చూస్తూ మిన్నకున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు.

# వెంకటాపురంలో నీటి ఎద్దడి



నూతనంగా నిర్మాణం చేపట్టారు ఆలయ నిర్మాణానికి నీరు అవసరం కావటంతో ఆప్రాంగణంలో నిర్వాహకులు డిపబోరు వేశారు ఆబోరు నీరే ప్రస్తుతం గ్రామస్తులకు దిక్కయింది ఆ బోరు కు ఆలయనిర్మాణ నిర్వాహకులు తాళం వేసుకెళ్తారు గ్రామస్తులు ఆవ్యక్తిని బ్రతిమలాడి తాళం తెచ్చుకుని బోర్ ను కరెంట్ ఉన్నసమయంలో వేసుకొని నీటిని పట్టకుని మోసుకెళ్తున్నారు ఆబోరులో కూడా నీరు అంతంతమాత్రంగానే వస్తోంది అనీటికోసమ్ పిల్లా పాపలు ముదుసలి వారు వెళ్ళాసిందే ఇక్కడ కుడా వంతుల ప్రకారం నీటిని పట్టుకోవాల్సిందేనని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామ వాసులందరికి ఈబోరే దిక్కున్నారు గత ఎండాకాలం నుంచి ఇదే దుస్థితి అన్నారు ఈ బోరు వద్ద ఒకరు బిందెలకు నీరు నింపితే సైకిళ్ళ పై కొందరు మోసుకొని నీరు తీసుకెళ్లాల్సిందేనని పిల్లలు సైతం సైకిల్స్ పై తీసుకువెళ్తారన్నారు. నీటికోసం పిల్లల్ని సైతం వాడుకుంటామని బోరు వద్ద నీటిని పడుతున్న మహిళలు వాపోయారు

# అధ్వానంగా మారిన రోడ్డు!!

వెదజల్లుతూ దోమల కు ఉత్పత్తి కేందాలుగా మారిపోయాయి ఇక్కడే సెయింట్ పాల్స్ ఎయిడెడ్



ఉన్నత పాఠశాల కూడా కలదు. దీనివలన పాఠశాలకు వచ్చే పిల్లలకు ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశాలు మెండుగాఉన్నాయని ఇప్పటికైనా సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి ఇక్కడ నీటి నిల్వ లేకుండా పరిశుభ్రం చేసి శానిటేషన్ చేసి సిమెంట్ రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుచున్నారు.

# కొండెక్కిన కూరగాయలు

ఉప్పు వరకు, కరివేపాకు నుంచి కాకరకాయ వరకు చికెన్ నుంచి అల్లం, వెల్లుల్లి వరకు ఏది చూసినా అధిక ధరలు ఉన్నాయి. గత పది రోజులుగా పెరుగుతున్న ధరలతో మార్కెట్ ధరల బోర్డ్ రేట్లు సాధారణం కంటే రెట్టింపుకు చేరుకున్నాయి. వేసవి దెబ్బతో పాటు, వర్షాలు సరిగ్గా లేక దిగుబడి తగ్గింది. దీంతో ధరలతో అటు కొనుగోలుదారులు, ఇటు వ్యాపారస్తులు ఇద్దరు అల్లాడిపోతున్నారు. ఒకప్పుడు కూరగాయల కొనాలంటే వంద పెడితే సంచినిండేది. కానీఇప్పుడు రూ.500 పెట్టినా రెండు రకాల కూరగాయలు, ఇద్దరు మనుషులకు సరిపోయేవి రావడం లేదు. ఇక కూరగాయలతో చికెన్ కూడా పోటీ పడుతుంది. కేజీ రూ.300కు దగ్గరలో ఉన్న చికెన్ ధరలతో అటు కూరగాయలు కొనలేక.. ఇటు చికెన్ తినలేక సామన్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ధరలు ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పచ్చడి అన్నం తప్పేలా లేదని మధ్యతరగతి ప్రజలు వాపోతున్నారు.ఇక అన్ని వంటకాల్లో తప్పనిసరిగా ఉపయోగించే టమాటా ధర ఇప్పటికే హాఫ్ సెంచరీ దాటింది. రేపో మాపో సెంచరీకి చేరువగా దూసుకుపోతోంది. టమాటా ధరలను చూస్తే వంట గదిలో స్టవ్ వెలిగించకుండానే మంటలు వస్తున్నాయి. రైతు మార్కెట్లో కేజీ రూ.65గా విక్రయించబడుతుంది. రాబోయే రోజుల్లో దీని ధరలు ఎంత పెరుగుతాయో అన్న ప్రశ్న ప్రతిఒక్కరిలో రేకెత్తుతోంది. ఇక మిగతా కూరగాయలు పరిస్థితి కూడా ఇలానే ఉన్నాయి. ములగకాడ రూ.80, పచ్చిమిర్చి కేజీ రూ.46 ఉంటే, కాకరకాయ రూ.70, బెండ రూ.24, దొండకాయ రూ.40, బీరకాయ రూ.37, క్యాలీఫ్లవర్ రూ.77. క్యారెట్ రూ.78, బంగాళదుంపలు రూ.45, ఉల్లిపాయలు రూ.40, అల్లం రూ.110, వంకాయలు 56, క్యాబేజీ 50, దోసకాయలు రూ.30, గోరుచిక్కుళ్ళు 53, చామదుంప 55, సొరకాయ 25, బీట్ రూట్ 55, పొట్లకాయ 50 రూపాయలు బోర్డు ధర ఉంది. ఇవన్నీ రైతు బజారు ధరలు. అయితే రిటైల్ మార్కెట్లో ఇంతకు మించి ఉన్నాయి. వర్షకాలం వచ్చినా సరే సకాలంలో వర్షం లేకపోవడందిగుబడి లేకపోవడం ఇలా అనేక కారణాలతో కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. నెలాఖరు వరకు ఈ పరిస్థితి ఇలాగే ఉంటుందని రాబోయే రోజుల్లో టమాటా, పచ్చిమిర్చి ఉల్లిపాయల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

### బదిలీపై వెళ్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌కి

# ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పెరేడ్ నిర్వహించిన జిల్లా పోలీస్ శాఖ







ఎస్పీ ని తమ భుజాలపై ఎత్తుకొని పోలీసు కవాతు వాహనంలో ఎక్కించి పెరేడ్ గ్రౌండ్ నుండి పోలీసులు వాహనాన్ని జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కలిసి పులతో అలంకరించిన తాళ్లతో లాగి క్యాంపు ఆఫీస్ వరకు తీసుకొని వెళ్ళి, ఎస్పీ ని మరల భుజాలపై ఎక్కించుకొని క్యాంప్ ఆఫీస్ లోపలకు తీసుకొని వెళ్లి దించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2 సంవత్సరాల 4 నెలల కాలంలో చేపట్టిన ప్రతి కార్యక్రమానికి పోలీస్ అధికారులు, సిబ్బంది అందించిన సహకారం అభినందనీయమని, బదిలీలలో భాగంగా బాపట్ల జిల్లా నుండి విజయనగరం జిల్లాకు వెళుతున్నప్పటికి మీ సేవలను ఎన్నడు మరువలేనన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో, క్లిష్టమైన బందోబస్తు విధులు నిర్వహించడంలో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. జిల్లాలో పోలీస్ శాఖకు కావలసిన ఆర్మ్‌డు రిజర్వ్ కార్యాలయాన్ని, ఎమ్.టి కార్యాలయాన్ని, పరేడ్ గ్రౌండ్, సిసిఎస్ పోలీస్ స్టేషన్, డాగ్ కెన్నల్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందని, సిబ్బంది సంక్షేమం నిమిత్తం వాటర్ ప్లాంట్, అల్పాహార క్యాంటీన్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఎలక్షన్ విధులు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సముద్రతీరంలో పర్యాటకుల రక్షణ నిమిత్తం గజ ఈతగాళ్లను ఏర్పాటు చెయ్యడం, నాటుసారా, గంజాయి నియత్రించేందుకు చేపట్టిన వినూత్న కార్యక్రమాలు ప్రతి ఒక్కరి కృషి వల్ల సాధ్యం అయిందన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసినందువల్లే ఈ విజయవంతమైన ప్రయాణం సాధ్యమైందన్నారు. దీనికి హోంగార్డు స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ వరకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు అని తెలిపారు. జిల్లా వదిలి వెళ్లినప్పటికీ ఎప్పుడు ఏ సాయం కావాలన్నా తన పరిధిలో చేయడానికి సిద్ధంగా ఉన్నానని, పోలీస్ వ్యవస్థలో బదిలీలు సర్వసాధారణమని, అందరిని వదిలి వెళ్ళడం బాధగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పీ.విఠలేశ్వర్ , ఏ.ఆర్ డిఎస్పీ ఎస్.చంద్రమోహన్ , బాపట్ల డిఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ , చీరాల ఇంచార్జి డిఎస్పి పి.జగదీష్ నాయక్ , ఇతర సీఐలు, ఆర్.ఐ లు, ఎస్సైలు, ఆర్.ఎస్.ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు వైసీపీ కార్యకర్తల పై వివక్ష తగదు

సేవ చేయాలన్నారుఇప్పటి నుండయినా అధికారులు బెదిరింపులు మానుకోవాలన్నారు.పుల్లల చెరువులో ప్రధాన రోడ్డుకు జలజీవన్ ద్వారా పైప్ లైన్ వేయలేదని,కొన్ని వీధులలో పైప్ లు వేసినా నీటి సరఫరా జరగలేదని ఎంపిటిసి రాములు ప్రశ్నించగా,పైప్ లైన్ వేసి నీరండేందుకు కాంట్రాక్టర్ తో మాట్లాడతానని ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ శ్రీకాంత్ తెలిపారు.పాఠశాలలకు సకాలంలోనే స్టూడెంట్స్ కిట్స్, టెక్స్ట్,నోట్ పుస్తకాలను అందించామన్నారు.మండలంలో పాఠశాలల్లో కొరత తీవ్రంగావుందని,35 ఎస్.జి.టి,హైస్కూళ్లల్లో 40 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.టెంపర్వారి గా వాలంటీర్ల నియామకం జరిగితే కొంతమేర సమస్య తీరుతుందన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు డయోరియా,డెంగీ,మలేరియా వ్యాధులు సంక్రమించే అవకాశముందన్నారు.మండలం లో 11 హెల్త్ క్లినిక్ లున్నాయని ప్రభుత్వ వైద్యాధికారి లక్ష్మీ నరసింహస్వామి తెలిపారు.డిమాండ్ వేయించి మండలంలో ఉపాధి పనులు ప్రారంభిస్తామని ఏపీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు.మండలంలో 81అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని,కేంద్రాల ద్వారా గర్భవతులు,బాలింతలకు పౌష్టికాహారం,పిల్లలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని ఎర్రగొండపాలెం సీడీపీవో పద్మావతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కందుల.వెంకటయ్య,వైస్ ఎంపిపి కోట్ల.నరసమ్మ,జడ్పిటిసి వాగ్యా నాయక్,ఎంపిడివో విలియమ్స్,తహసీల్దార్ శ్రీనివాసులు,వివిధ శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# బెదిరింపులు, దాడులకు బెదిరేది లేదు

అవినీతి అక్రమాల పై నిరంతరం పోరాడుతూ ఇద్దరు అధికారుల విచారణ లోనూ సర్పంచ్ అక్రమాలకు పాల్పడితే నిధులను సర్పంచ్ ఖాతా లో జమ చేసుకుని దుర్వినియోగానికి పాల్పడితే దాన్ని ప్రశ్నించినందుకు బెదిరిస్తారా అని ప్రశ్నించారు.1244 రోజుల పాలన లో కేవలం మీడియా సమావేశాలకు, పంచాయితీ సమావేశాలకు హాజరు అవుతూ కేవలం 166 రోజులు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉండే సర్పంచ్ అవినీతి అధికారులతో ఏవిధంగా పాలన సాగిస్తారని వారు ప్రశ్నించారు. గ్రామ పంచాయితీ లో పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం పాలన జరగడం లేదని ప్రయివేటు వ్యక్తుల ద్వారా పాలన సాగుతుందని రాజేష్ విమర్శించారు. తాటిపర్తి కుటుంబం నిజాయితీ గలదయితే గ్రామ పంచాయితీ లో పరిపాలన ఇంత అవినీతి మయంగా సాగేది కాదు అని అన్నారు. ఇద్దరు విచారణ అధికారులు అవినీతి కి అధికారుల తో పాటు సర్పంచ్ పాత్ర కూడా ఉందని పంపిన నివేదిక లో జిల్లా పంచాయితీ అధికారి కార్యాలయం అండదండలతో సర్పంచ్ పేరు బయటికి రాకుండా చేశారని రాజేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా వసంతయ్య మాట్లాడుతూ నేర చరిత్ర ఉన్న వారు అయితే అవినీతి అక్రమాలపై పోరాటం చేయకూడదా? ఫిర్యాదు చేసి నిగ్గు తెల్చ కూడదా అని ప్రశ్నించారు. సర్పంచ్ కి నిజాయితీ ఉంటే నేర చరిత్ర ఉన్న నాతో ఎందుకు రాయబారాలు చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అవినీతి పరులు అంతు చూసేంత వరకు పోరాడుతూనే ఉంటానని పేర్కొన్నారు. మీడియా సమావేశం లో కనపర్తి మనోజ్ కుమార్, గూడ శశి భూషణ్,కాసుల శ్రీనివాసరావు, అనుమాల సెట్టి కిరణ్, బిజెపి ఎన్ డి ఎ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నరకములో నుండి స్వర్గమును తలపిస్తున్న కావలి ముసునూరు రోడ్డు

### సంతోషం వ్యక్తం చేస్తున్న వాహన చోదకులు, ఆర్టీసీ యాజమాన్యం.

### ఎమ్మెల్యే కావ్య కి నీరాజనాలు పలుకుతున్న కావలి పట్టణ ప్రజలు.



**కావలి పెన్ పవర్ జూలై 16**

గత వైసిపి ప్రభుత్వంలో కావలి నియోజకవర్గం అభివృద్ధిలో ఎన్నో ఏళ్లుగా వెనుకబడిపోయినట్టు మనం చూస్తున్నాం. కావలి నియోజకవర్గం ప్రజలు అభివృద్ధి చేయగల సత్తా సామర్థ్యం ఉన్న వ్యక్తి కావ్య కృష్ణారెడ్డి అని కావలి నియోజక వర్గ ప్రజలు కావ్యకి పట్టం కట్టడం మనం చూసాం.... అయితే గత వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కావలి నియోజకవర్గం లో రోడ్ల పరిస్థితి ఎంతో అధ్వానంగా ఉండడం మనం చూసాం.... కనీసం రోడ్ల అంత అద్వానంగా ఉన్నప్పటికీ కనీసం ఒక ట్రక్కు మట్టి కానీ గ్రావెల్ గాని తోలిన దాఖలాలు లేవు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ వారి గృహం ఎదురుగా మరియు ముసునూరు రోడ్లో ఎంత అద్వాన పరిస్థితికి తయారైనో నిత్యము వాహన చోదకులు, ఆర్టీసీ యాజమాన్యం, ఆటో వారు నిరంతరం తిట్టుకొని రోజులైతే లేవు. అటువంటి పరిస్థితి నుంచి ప్రస్తుత టిడిపి అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజలు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. గెలిచిన అనతి కాలములోనే రోడ్ల ప్రజల సమస్యలు నిరంతరం ప్రజల సమస్యల కోసం పాటుపడే వ్యక్తిని ఎన్నుకున్నామని ప్రజల మనసులో ఆనందంనిండిఉంది. ప్రస్తుతం ముసునూరు మాజీ ఎమ్మెల్యే ఇంటిముందు రోడ్లు చూస్తే ప్రజలు నరకములో నుండి స్వర్గంలో ఉన్నామా... అని ప్రజలకు అనిపిస్తుంది అంతేకాకుండా ఆటో యజమానులు ప్రజలు నిరంతరం ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, కావలికి ఇలాంటి ఎమ్మెల్యే కావాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకోవడం, పట్టణంలో ఈ వార్త సంచలనం కలిగిస్తున్న విశేషం. .

# పోలీస్ పహారీ మధ్య సర్వసభ్య సమావేశం





**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 16**

పుల్లల చెరువు మండల పరిషత్ సమావేశం మంగళవారం పోలీసు పహారా మధ్య జరిగింది.మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి సర్పంచులు,ఎంపీటీసీలు మాత్రమే హాజరుకావాల్సివుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పుల్లల చెరువులో మొదటి సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అయితే ఈ సర్వసభ్య సమావేశం ప్రాంగణమంతా పోలీసులు పహారా ఏర్పాటు చేశారు. ఇక్కడ ఎమ్మెల్యే వైసిపి కావడం అధికారం టీడీపీ కావడంతో ఏమైనా అల్లర్లు జరుగుతాయేమోనని ముందస్తు చర్యలలో భాగంగా ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా ఎన్నడూ లేని విధంగా పోలీస్ పహరి మధ్య సమావేశం జరిగింది.కానీ సమావేశానికి ఎక్కువమంది రావడంతో ఎక్కడ గొడవలు జరుగుతాయేమోననే అనుమానంతో ముందు జాగ్రత్త చర్యగా పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు.కానీ సమావేశం హాలులోకి సర్పంచులు,ఎంపీటీసీలు తప్ప ఎవ్వరినీ లోపలికి అనుమతించలేదు.పోలీసులు భద్రత కల్పించడంతో సమావేశం ప్రశాంతంగా జరిగింది.శాంతిభద్రతల దృష్ట్యా ఎంపిడివో కార్యాలయం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసినట్లు ఎస్సై ఫిరోజ్ ఫాతిమా తెలిపారు.

# కందుకూరు నియోజకవర్గ ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు

### నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్



**కందుకూరు పెన్ పవర్, జులై 16:**

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. వర్షాలు బాగా కురుస్తుండటం శుభపరిణామమని, పంటలు బాగా పండి, రైతుల ఇళ్లలో సిరులు నిండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఏ పని ప్రారంభించాలన్నా దశమి, ఏకాదశుల కోసం ఎదురు చూస్తుంటామని, ఏడాది పొడవునా ఉండే 24 ఏకాదశులలో ఆషాడ శుక్ల ఏకాదశిని తొలి ఏకాదశిగా జరుపుకోవడం తెలుగు ప్రజల సాంప్రదాయమన్నారు. పండుగరోజు పూర్తిగా ఉపవాసం ఉండి రాత్రికి జాగారం చేసి మరుసటి రోజు ద్వాదశి నాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి, తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని ప్రజల నమ్మకమన్నారు. పండగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని తెలిపారు.

# త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక మొహర్రం

### నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్

**కందుకూరు పెన్ పవర్, జూలై 16**



మొహర్రం పండుగను కందుకూరు ని యోజకవర్గంలోని హిందూ, ముస్లీం సోదరులు కలిసి మెలిసి సంతోషంగా జరుపుకోవాలని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి నెల మొహర్రం అన్నారు. పీర్ల పండుగగా పిలిచే మొహర్రంను హిందూ, ముస్లీం సోదరులు కలిసి పీర్లను ఊరేగిస్తూ జరుపుకోవడం మంచి సాంప్రదాయమన్నారు. పరమత సహనానికి నిదర్శనమన్నారు. త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక మొహర్రం అని, మహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి గుర్తుగా ప్రతియేటా పండుగ జరుపుకుంటారని తెలిపారు. ముస్లీంలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రాజేష్ ఆకాంక్షించారు.

# శ్రీ లక్ష్మి పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణ వార్షికోత్సవంలో పాల్గొన్న టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ దంపతులు



**దర్శి పెన్ పవర్ జూలై 16**

దర్శి నియోజకవర్గం, ముండ్లమూరు మండలం, పెదఉల్లగళ్లు లోని శ్రీ లక్ష్మీ పద్మావతి శ్రీ వెంకటేశ్వర స్వామి 17వ కల్యాణ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి ఆశీసులు తీసుకున్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ దంపతులు. వారితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఆర్టీసీ కార్మికుల

# రిలే నిరాహార దీక్షలు



**పొదిలి, పెన్ పవర్ జూలై 16**

పొదిలి ఆర్టీసీ డిపో యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని ఆరోపిస్తూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి రెండవ రోజు నిరాహార దీక్షలో ఎంప్లాయిస్ యూనియన్ కు చెందిన కార్మికులు పిఎస్ రావు, జి బ్రహ్మయ్య, చంద్రకళ కూర్చున్నారు ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి ఓబులేషు, ఎస్.కె ఖాదర్బాషా, షేక్ జిలాని, వెంకట్రావు తదితరులు మాట్లాడుతూ కార్మికుల పట్ల పొదిలి ఆర్టీసీ డిపో అధికారులు మొండి వైఖరి అవలంబించడం సమంజసం కాదన్నారు గత మూడేళ్ల నుండి పొదిలి డిపోలోని డ్రైవర్లు కండక్టర్లకు, సక్రమంగా డ్యూటీ చార్టులు వేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు అలాగే డిస్పాచ్ మెకానిక్ కార్మికుల పట్ల పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారని వారు విమర్శించారు వెంటనే డిస్పాచ్ మెకానిక్ ను ఇక్కడ నుండి బదిలీ చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా తమకు అనుకూల మైన కార్మికులకు అక్రమంగా మాస్టర్లు ఇస్తూ, ఆర్టీసీ కార్పొరేషన్ నష్టాలు కలుగజేస్తున్న ట్రాఫిక్ విభాగపు సూపరింటెండెంట్ ను బదిలీ చేయాలని తాము ఎన్ని మార్లు ఆర్టీసీ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వారు విమర్శించారు ఇప్పటికైనా పొదిలి ఆర్టీసీ డిపో అధికారులు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే తాము ఆందోళనను ఉధృతం చేస్తామని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హెచ్చరించారు.

# రైతులకు అవగాహన కార్యక్రమం




**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 16**

మండలం లోని నల్లగుంట్ల వై చర్లపల్లి గ్రామాలలో వ్యవసాయ, రెవిన్యూ శాఖ వారు సి సి ఆర్ సి కార్డ్స్ లపై రైతులకు అవగాహనా కార్యక్రమాన్ని మంగళవారం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా పథకాలు లబ్ది పొందాలంటే కౌలు రైతులు తప్పనిసరిగా వీఆర్వో వద్ద సి సి ఆర్ సి కార్డు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వీఆర్వో, ఆనందరావు, వి హెచ్ ఎ, మల్లునాయక్, వి ఎస్ఎ, షేడ్రాక్ బాబు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పాలంక తొలిఏకాదశి తిరునాలకు వచ్చే యాత్రికులు ప్లాస్టిక్ వస్తువులు తీసుకు రావద్దు సబ్ డి.ఫ్.ఓ వేణు





**పెద్దదోర్నాల పెన్ పవర్ జూలై 16**

నాగార్జునసాగర్ -శ్రీశైలం పెద్దపులుల అభయారణ్యం పరిధిలోని గంజివారిపల్లి అటవీ క్షేత్రం నందలి గల పాలంక తొలిఏకాదశి తిరునాళ్ల కు వచ్చే భక్తులు ఎలాంటి ప్లాస్టిక్ వస్తువులు అనగా ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ ప్లేట్స్, ప్లాస్టిక్ లగేజీ సంచులు, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ వాటర్ పాకెట్స్,ప్లాస్టిక్ బిస్కెట్స్ పాకెట్స్, మద్యపానం మద్యపానియం మెదలగు ఏవిధమైన సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను తీసుకోని రావద్దు అని దోర్నాల సబ్ డి.ఫ్.ఓ వేణు ఒక ప్రకటనలో కోరారు.అదేవిదంగా పెద్దపులుల అభయ్యారణ్యం లో మద్యపానం, దుమపానం, వంటవండుట, రాత్రిళ్ళు బస చేయుట నిషిద్ధం. నడిచి వెళ్లే యత్రికులకు ప్రవేశం లేదు అని తెలిపారు. బైకు లకు రు.200,మరియు జీవు లకు రు. 800 పర్యావరణ నిర్వహణ రుసుమును చెల్లిచాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మంతనాల రేంజి పరిధిలో పెద్దపులి దాడిలో చనిపోయిన పశువుల యాజమానుకు చెక్కులు పంపిణీ

**పెద్దదోర్నాల పెన్ పవర్ జూలై 16**

పెద్దపులి దాడిలో చనిపోయిన యాజమాన్లకు నష్టపరిహారం కింద మంగళవారం ఎఫ్ఆర్ఓ ప్రసన్న జ్యోతి చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వైచేర్లపల్లి గ్రామానికి చెందిన రైతులకు ఎనిమిది మందికి రెండు లక్షల ఐదు వేల రూపాయలను జంగాల హనుమంతుకు 20.000 జంగాల హనుమంతుకు 30.000 ఒంటేరు రాఘవ హనుమంతుకు 30.000 ఒంటేరు రాఘవ హనుమంతుకు 30.000 వెన్నం జడలయ్య 20.000 జంగాల రాజు 20.000 జంగాల వెంకటేశ్వర్లు 25.000 జంగాల పోలురాజు 25.000 ఈ కార్యక్రమంలో ఎఫ్ బి ఓ తానిషా టిడిపి నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి కొప్పుల సుబ్బారెడ్డి ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ -విధులు పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు









**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 16**

పేద ప్రజలకు నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి ఏరియా ప్రభుత్వ వైద్యశాలను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆకస్మికంగానూ తనిఖీ చేశారు. వైద్యశాలలోని వైద్యాధికారులు నిర్లక్ష్యం వీడి సమయపాలన పాటిస్తూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం తీసుకుంటున్న రోగులకు వైద్యశాలలో నెల రోజులు నుండి మాకు అందించాల్సినటు వంటి ఆహారం ఉదయం టిఫిన్, భోజనం సరిగా పెట్టడం లేదని రోగులు సమస్యను చైర్మన్ దృష్టికి తీసుకురాగా కాంట్రాక్టర్ పై మున్సిపల్ చైర్మన్ ఆగ్రహ వ్యక్తం చేశారు. పేదలకు అందించాల్సినటువంటి ఆహారం అందించలేదని కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, ప్రకాశం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని ఆయన తెలియజేశారు. వైద్యశాలలో బాత్రూమ్స్, టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉన్నాయనీ పరిశుభ్రం చేయకపోతే సహించేది లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలో కంప్లైంట్ బాక్స్ ఎందుకు లేదని వైద్య అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, స్టాఫ్ నర్స్ ప్రతి ఒక్కరు కూడా బాధ్యతయుతంగా పనిచేయకపోతే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డా. వెంకటసుబ్బయ్య, స్టాఫ్ నర్స్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నాయకుడు సాయిబాబాపై

# హత్యాయత్నానికి వై.సి.పి. వ్యూహ రచన

### -తూనుగుంట్ల సాయిబాబా ఫిర్యాదు




**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 16**

వేమూరు నియోజకవర్గంలో క్రియాశీలక రాజకీయాలలో తెలుగుదేశం పార్టీ తరపున చురుకైన పాత్ర పోషిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా పై హత్యాయత్నానికి వైసీపీ నాయకులు వరికూటి అశోకబాబు, అతని అనుచరులు వ్యూహ రచన జరుపుతున్నట్లు సాయిబాబా ఆరోపించారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో సాయిబాబా మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో చురుకైన పాత్ర పోషిస్తూ,పార్టీ గెలుపుకు కృషి చేయటాన్ని,5 సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను పత్రికల ద్వారా ఎండగడుతూ,ప్రజా సమస్యల పరిష్కారంలో మెరుగ నాగార్జున వ్యవహరించిన నిర్లక్ష్యం పట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "పోరుబాట" కార్యక్రమాన్ని నిర్వహించి,ప్రజలను చైతన్య పరచటాన్ని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు తన అడ్డు తొలగించుకోవాలని, వేమూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన వరికూటి అశోకబాబు, అతని సోదరుడు వరికూటి అమృతపాణి,అతని అనుచరులతో ఇటీవల చీరాలలో వ్యూహం రచించినట్లు సమాచారం తనకు తెలిసిందని సాయిబాబా తెలిపారు. ఈ హత్యాయత్న పథక సమాచారం తెలుసుకున్న సాయిబాబా గత బుధవారం బాపట్ల జిల్లా పోలీస్ అధికారిని కలసి ఫిర్యాదు చేసినట్లు,తనపై జరిగే ఎటువంటి హానికైనా వైసీపీ నాయకులైన వరికూటి అశోకబాబు, వరికూటి అమృతపాణి,వాళ్ళ అనుచరులతో పాటు గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మేరుగ నాగార్జున లే బాధ్యత వహించవలసి ఉంటుందని సాయిబాబా అన్నారు. ఈ మేరకు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటానని బాపట్ల జిల్లా పోలీసు అధికారి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. వైసిపి నాయకులు బెదిరించి,భయపెట్టే ప్రయత్నాల వలన ఎటువంటి ఉపయోగం ఉండదని, తెలుగుదేశం పార్టీలో తన క్రియాశీలక పాత్రలో ఏమాత్రంమార్పు ఉండదని,తగ్గేదే లేదని సాయిబాబా పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని మర్యాదపూర్వకంగా

# దర్శి టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్

**దర్శి ,పెన్ పవర్ జూలై 16**

దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ని మర్యాదపూర్వకంగా కలిశారు ఒంగోలులోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ లు భేటీ అయ్యారు. దర్శి నియోజకవర్గంలోని సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు గౌరవనీయులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సారధ్యంలో కూటమి ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం తీసుకుంటున్న విప్లవాత్మకమైన నిర్ణయాలు పథకాలు ప్రజలు దరిచేర్చే విధంగా అధికారుల నుండి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. దర్శి నియోజకవర్గంలో కొందరు అధికారుల పనితీరు వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి పనులు చేయకుండా బిల్లులు కోసం వైసీపీ నేతలు అడ్డదారుల్లో చేస్తున్న ప్రయత్నాలు ఎన్నికల్లో వైసీపీ నేతలు దాడులు కేసులు పై కూడా కలెక్టర్ తో సుదీర్ఘంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చర్చించారు. దర్శి అభివృద్ధి కోసం సంపూర్ణంగా సహకరించాలని ఆమె కలెక్టర్ ని కోరారు. దర్శి పట్టణంతోపాటు నియోజకవర్గంలోని గ్రామాలకు అవసరమైన తాగునీరు అందించేందుకు సాగర్ జలాలను మళ్లించాలని కోరారు నీటి ఎద్దడి అధికంగా ఉందని తెలిపారు దీనివల్ల కలుషిత నీరు ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు పారిశుద్ధ్యం మెరుగుదల దర్శి పట్టణంలో



మౌలిక సదుపాయాల కల్పన వంటివిధ అంశాలపై చర్చించారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లో నియామకం, రేషన్ డీలర్లు నియామకం, ఖాళీగా ఉన్న రెవెన్యూ మండల పరిషత్, ప్రభుత్వ వైద్యశాలల్లో పోస్టుల భర్తీలు వీఆర్వోలు నియామకాలపై సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కి అందజేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వివరించారు.

## వంట కాలువలు మురుగు కాలువలు మరమ్మత్తులు చేయాలి -సిహెచ్ గంగయ్య




**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 16**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సిపిఎం కార్యాలయంలో గోళ్ళ నాగరాజు అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సిపిఎం పార్టీ బాపట్లజిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య,జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో గంగయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని,కృష్ణ డెల్టా ప్రాంతంలో రైతాంగం,కౌలు రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమవుతున్నారన్నారు.పంట కాలువలకు సాగు నీటి ని కూడా విడుదల చేశారు.కృష్ణ డెల్టా ప్రాంతంలో చివరి భూముల వరకు నీరు చేరేందుకు అవసరమైన కాలువ మరమత్తులను ఈ ప్రాంతంలో చేయలేదన్నారు. బాపట్ల జిల్లాకు రూ 12 కోట్లు కేటాయించామని అధికారులు ప్రకటించారు,కాని క్రింది స్థాయిలో పనులు ఎక్కడ చేసిన పరిస్థితి లేదని,అదే విధంగా పంటలు వేసిన తర్వాత మురుగు నీరు పోయేందుకు కూడా మురుగు కాలువలలో ఉన్న గుర్రపు డెక్క, తూటికాడను కూడా తొలగించి వాటిని మరమ్మత్తులు చేయాల్సిన అవసరం కూడా ఉన్నదన్నారు. గతంలో మురుగు కాలువల మరమ్మత్తులు చేయకపోవడం వలన పండిన పంటలు చాలా రోజులు వరకు నీటిలోని మునిగిపోయి రైతాంగం నష్టపోయిన పరిస్థితి ఏర్పడినదని,అటువంటి పరిస్థితులు రైతాంగం ఎదుర్కొనకుండా ముందస్తుగా మురుగునీరు పోయే విధంగా వెంటనే మరమ్మతులు నిర్వహించాలని, నూతన ప్రభుత్వం ఆ విధమైన ప్రణాళిక వేసుకొని పంట కాలువలు,మురుగు కాలువలను వెంటనే మరమత్తులు చేయాలని ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా వ్యవసాయం కౌలు రైతుల ఎక్కువ చేస్తున్న పరిస్థితి ఉందని,అటువంటి వారికి ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా కౌలు కార్డులు ఇవ్వాల్సిన అవసరం ఉన్నదన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం కౌలు రైతుకు కార్డు యి వ్వడానికి రైతు సంతకం అనే నిబంధన పెట్టడం వల్ల కవులు చేసుకుంటున్న రైతులు ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి సహాయ సహకారాలు అందుకే లేకపోతున్నారన్నారు.వారికి రైతు భరోసా రావాలన్నా,పంట నష్ట పరిహారం అందాలన్నా, ఎరువులు సబ్సిడీగా తీసుకోవాలన్న కౌలు కార్డు కావాలి కాబట్టి గ్రామసభల ద్వారానే కౌలు రైతులను గుర్తించి,రైతు సంతకంతో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.వైసీపీ ప్రభుత్వం చేసిన రైతు సంతకం ఉంటే కవులు కార్డు ఇస్తామనే నిబంధనను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మురుగుడు సత్యనారాయణ, రామస్వామి,దీపాల సత్యనారాయణ, అహరోను,మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## డాక్టర్ మొర్రి పిచ్చయ్య ను సన్మానించిన పద్మ శ్రీ సంతోష్ యాదవ్



**గిద్దలూరు పెన్ పవర్ జులై 16**

ఎవరెస్టు శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించి ప్రపంచంలోనే ఏకైక మహిళ పద్మశ్రీ సంతోష్ యాదవ్ ఇటీవల ఒంగోలు నగరం లో జై శ్రీ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 10.వ తరగతి విద్యార్థుల ప్రతిభ అవార్డుల కార్యక్రమానికి హాజరైనారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో హిందీ ఉపాధ్యాయుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి. పిచ్చయ్యను కలిసి ఘనంగా సన్మానించారు. ఏ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ రక్షణ కోసం చెట్లు నాటాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిం చాలని తెలిపారు. జీవితంలో ఎవరైనా ఉన్నత శిఖరాల అధిరోహిం చాలంటే పట్టుదలతో వారి లక్ష్యాన్ని చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ దేశం కృష్ణారావు,డాక్టర్ పెరుగు మురళీకృష్ణ , డాక్టర్ శ్రీకాంత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సి సి ఆర్ సి కార్డుల మంజూరు పై

# కౌలు రైతులకు అవగాహన

### బేస్తవారిపేట వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ



**బేస్తవారిపేట,పెన్ పవర్ జూలై 16**

కౌలు రైతులకు ప్రభుత్వం మంజూరు చేయనున్న సిసిఆర్సి కార్డులపై కౌలు రైతులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం మండలంలోని గలిజేరుగుళ్ళ, అక్కపల్లి,పివి పురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జక్కం మెరిసి మాట్లాడుతూ భూమి యజమాని నుంచి భూమిని కౌలుకు తీసుకునే కౌలు రైతులు భూమి యజమాని నుంచి పది రూపాయల స్టాంపు పై అగ్రిమెంటు చేసుకోవాలని, దానితోపాటు భూమి యజమాని ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ ని కూడా పొందాలని వివరించారు. కౌలు చేసుకునే భూమిపై క్రయ,విక్రయాలు ,ముటేషన్, భూమి తనఖా పెట్టి బ్యాంకుల ద్వారా రుణాలు పొందటం, తదితర హక్కులు కేవలం భూమి యజమానికి మాత్రమే ఉంటాయని, అయితే భూమి యజమానులకు ప్రభుత్వ పరంగా అందే అన్ని సబ్సిడీ పథకాలు కౌలు రైతులకు వర్తిస్తాయని వివరించారు. కౌలు రైతులు కేవలం తమ సాగు చేస్తున్న పంటపై మాత్రమే బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చని ,పంట సాగు దిగుబడి పై కౌలు రైతులకు హక్కు ఉంటుందని ఆయన తెలిపారు. భూమి యజమాని ద్వారా చేసుకున్న అగ్రిమెంట్ కాల పరిమితి కేవలం 11 మాసాలు మాత్రమే ఉంటుందని వారు చెప్పారు. కావున కౌలు రైతులు భూమి యజమాని నుంచి పొందిన అగ్రిమెంటు ,ఆధార్ కార్డు ,పట్టాదారు పుస్తకం జిరాక్స్ కాపీలతోపాటు కౌలు రైతు యొక్క ఆధార్ కార్డు ,బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు ,ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో లను సంబంధిత గ్రామ ఆర్ బి కె లలోకేలలో అందజేయాలని తెలిపారు.ఆ మేరకు వాటిని పరిశీలించి అర్హులైన కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల వీఆర్వోలు, వ్యవసాయ వి ఏ ఏలు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ నగరాలతో సమానంగా టిడ్కో నివాస ప్రాంతాలు రూపు దిద్దుతాం

### టిక్కోగృహ సముదాయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కావ్య

**కావలి పెన్ పవర్ జులై 16**

కావలి మద్దూరుపాడు లో టిడిపి నిర్మించినటీ ట్కో గృహాలను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో తిడ్కో లబ్ధిదారులతో వారు మాట్లాడారు. ప్రతి గృహాన్ని పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పార్కు, నీటి ట్యాంకు, రోడ్లు, డ్రైనేజీలను క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార లో పాల్గొన్నారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ, సమస్యల పరిష్కారం కొరకు అధికారులు పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఈ ప్రాంతంలో పనులు త్వరితగతిన పూర్తి చేయిస్తామని తెలిపారు. ఇలా ఆవరణంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని ఇకపై పుష్కలంగా నీరు మరియు నెలలోపు కరెంటు సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పాములు సంచారం లేకుండా ఆవరణ పరిశుభ్రంగా ఉంచుతామని పార్కులలో మొక్కలు నాటుకొని సంరక్షించాలని, ఆర్గానిక్ కూరగాయలను పండించుకోవచ్చని పార్కును కూడా పరిశుభ్రంగా ఉంచుకో ఉంచుకోవచ్చని తెలిపారు. టిట్కో యజమానులు ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందరికీ ఓటర్ కార్డులు రేషన్ కార్డులు ఆధార్ కార్డులు టిట్కో ప్రాంతానికే మార్చుకోవాలని అన్నారు. రేషన్ మీ ప్రాంతంలోనికే తీసుకువచ్చని ఓట్లని ఒకటి చోట ఉండడంతో నాయకులతో అభివృద్ధి పనులు చేయించుకోవచ్చని తెలిపారు. కావలి పట్టడానికి అమృత్ పథకం ద్వారా



రావలసిన నీటిని ఐదు సంవత్సరాలుగా రానీయకుండా ప్రజల దాహార్తిని తీర్చని కావలి కాలకేయుడు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి అని విమర్శించారు. అభివృద్ధిచేసే చంద్రబాబు ప్రజలకు అండగా ఉన్నారని, ఒక సంవత్సరంలోపు అమృత పదకం ద్వారా నీటిని కావలి ప్రజలకు అందజేస్తామని తెలిపారు. గృహ యజమానులు అందరూ ఇళ్లల్లో చేరాలని, ఇళ్లలో చేరిన వారికి ప్రభుత్వం ఏదైనా లబ్ధి చేకూరవచ్చని అది వృధా కాకుండా ఉండడం కోసం తప్పక లబ్ధిదారులు చేరవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సాంకేతిక కారణాలతో లోన్లు రానివారికి వచ్చేలా కృషి చేస్తానని మంజూరుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అందరి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని నిరంతరం ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని తెలిపారు. టీట్కో



ఆవరణంలో ఎలాంటి సమస్య వచ్చిన పార్టీ తరఫున పరిష్కరించడానికి కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబును ఇన్చార్జిగా నియమిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీ .కే .సీనా నాయక్ మున్సిపల్ కమిషనర్ శ్రవణ్ కుమార్ విద్యుత్ శాఖ ఈ ఉమాశంకర్ శాస్త్రి టిడిపి పట్టణ నాయకులు కిషోర్ బాబు రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, లీగల్ సెల్ నాయకులు గుంటుపల్లి రాజకుమార్ చౌదరి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు పట్టణ మహిళా అధ్యక్షురాలు బేగం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, జనసేన నాయకులు సాయి విట్టల్, కొండ వెంకట్రావు ,కొమర వెంకటేశ్వర్లు ,మురళి యానాది, టీడీపీ బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్యాగనిరతికి, సహనానికి

# మొహర్రం ప్రతీక

### గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు మొహర్రం శుభాకాంక్షలు తెలిపిన శాసన సభ్యుల ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ జులై 16**



గిద్దలూరు నియోజకవర్గ ప్రజానీకానికి గిద్దలూరు శాసన సభ్యులు ముత్తు ముల ఆశోక్ రెడ్డి తొలి ఏకాదశి' మొహర్రం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆశోక్ రెడ్డి మాట్లాడుతూ త్యాగనిరతికి, సహనానికి మొహర్రం ప్రతీక అని, ముస్లింలు, హిందువులూ కలిసి నిర్వహించే 'పీర్ల' ఊరేగింపు ప్రజల మధ్య ఐక్యతను, పెంపొందించప చేస్తుందన్నారు. ముస్లిం సోదరులు పాటించే మొహర్రం త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక అని,మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి మొహర్రం ప్రతీక అన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్లో మొదటి నెల కూడా మొహర్రం అని చెప్పారు. ఈ పవిత్ర సంతాప దినాలు నియోజకవర్గంలో మత సమైక్యతకు ప్రతిబింబంలా నిలుస్తాయన్నారు. అట్లే తొలి ఏకాదశి కూడా హిందువుల కు ఎంతో పవిత్రమైన దని ఈ పండుగతర్వాతే వినాయక చవితి దసరా దీపావళి పండుగలు వస్తాయని పేర్కొన్నారు. తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గంలో శాంతి భద్రతలు సిరి సంపదలతో తులతూగా లని ఆకాంక్షించారు.

## హెలిన రాణి మృతి పార్టీకి తీరని లోటు

**-వరికూటి అశోకబాబు**



**చుండూరు,(భట్టిప్రోలు)పెన్ పవర్ జులై 16**

వైసిపి పార్టీ నాయకురాలు,గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు కూచిపూడి హెలిన రాణి అకాల మృతి పార్టీకి తీరని లోటని వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశోకబాబు అన్నారు.చుండూరు మండలం ఆలపాడు గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు, వైఎస్ఆర్సీపీ క్రియాశీలక కార్యకర్త కూచిపూడి హెలిన రాణి మంగళవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త అశోక బాబు ఆమె గృహం వద్ద పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సాయం చేశారు.కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు.కూచిపూడి హెలిన రాణి అకాల మృతితో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు.అశోకబాబు తో గ్రామ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు అమృతలూరి సాంబశివరావు,చేబ్రోలు బోడియ్య, కూచిపూడి బుజ్జిబాబు,కూచిపూడి లేలిన్ బాబు,చేబ్రోలు రోహిత్ మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కూచిపూడి హెలిన రాణి పార్థివ దేహానికి నివాళులర్పించారు. రాణి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఐఐటి ర్యాంకర్‌కు కందుల అభినందన



**పొదిలి, పెన్ పవర్ జూలై 16**

ఇటీవల జరిగిన ఐఐటి పరీక్ష ఫలితాల్లో అత్యధిక ర్యాంకు సాధించి, ఢిల్లీలో కంప్యూటర్ బ్రాంచ్ లో సీటు సాధించిన పొదిలి పట్టడానికి చెందిన మద్దుల డింపుల్ ను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు మద్దుల డింపుల్ తన విద్యను కొనసాగించేందుకు ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధపడి, ముందుగా కందుల ఆశీర్వాదం కోసం మంగళవారం నాడు మార్కాపురం పట్టణానికి వెళ్లి కందులను కలిశారు ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా స్థాయి ఐఐటీలో ర్యాంకు సాధించడం తనకు ఎంతో గర్వకారంగా ఉందన్నారు డింపుల్ తన చదువును కొనసాగించి ఉన్నత స్థానాలకు చేరుకుని తద్వారా దేశానికి మంచి సేవలు అందించాలని కందుల ఆకాంక్షించారు అలాగే జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ కూడా డింపుల్ను అభినందించి, ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మద్దుల డింపుల్ తండ్రి శ్రీనివాస రావు తో పాటు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు బెల్లంకొండ విజయలక్ష్మి, శ్రీనివాస్ దంపతులు తదితరులు కూడా పాల్గొన్నారు.

## భూ యజమానులు కౌలుకి ఇవ్వడంలో ఎటువంటి అనుమానలు పడనవసరం లేదు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 16**

గిద్దలూరు మండలం లోని గడికోట, ఉయ్యాలవాడ, సంజీవరావు పేట ఓబులాపురం గ్రామాల్లో "పంట సాగు హక్కు పత్రం" పై గ్రామ సభలుమంగళవారం నిర్వహించారు గిద్దలూరు మండల వ్యవసాయ అధికారి, విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కౌలుకి పొలాలు తీసుకొని సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్క రైతు కౌలు కార్డులు తీసుకోవాలని తెలియజేసారు. పంట సాగు హక్కు పత్రం కాలపరిమితి 11 నెలలు మాత్రమే అని, దాని వలన భూ యజమానుల కి ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు, కౌలు దారులకు పంట మీద మాత్రమే హక్కు ఉంటుంది కానీ భూమి మీద ఎటువంటి హక్కు ఉండదన్నారు భూ యజమానులు కౌలు కి ఇవ్వడం లో ఎటువంటి అనుమానలు చెందవద్దని



తెలిపారు.భూయజమానులు కూడా కౌలు రైతుల కి సహకరించాలని కోరారు.కౌలు కార్డులు తీసుకున్న రైతులు భూ యజమానులు తో పాటు ప్రభుత్వం ద్వారా వచ్చు అన్ని రకాల పథకాలకి అరులన్నారు. ముఖ్యంగా పంట నమోదు, పంటల భీమా, పంట నష్ట పరిహారం, కౌలు రుణాలు, ధాన్యం అమ్మకాలు, విత్తనాలు కొనుగోలు మొదలైనవి అన్ని పొందవచ్చన్నారు .కౌలు కి పొలాలు చేసుకొనే రైతులు భూ యజమాని ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్, కౌలు అగ్రిమెంట్, కౌలు దారు ఆధార్ కార్డు, ఫోటో, ఫోన్ నెంబర్ తీసుకొని గ్రామ రెవిన్యూ అధికారి లేదా గ్రామ వ్యవసాయ సిబ్బంది ని కలిసి కౌలు కార్డు పొందవచ్చును అని తెలిపారు.అనంతరం కొన్ని కౌలు కార్డులు కౌలు రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి ,గ్రామ రెవిన్యూ అధికారులు అక్బర్ వలి, ఖాసీం, సిద్దయ్య, లక్ష్మి దేవి , గ్రామ వ్యవసాయ, పట్టు పరిశ్రమ సహాయకులు రాణా ప్రతాప్ నాయక్,రవి, శ్రీకాంత్,సురేఖ మరియు కౌలు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం పగలు సరిగేసు వేడుకలు

### కరుణించిన వరుణుడు- నిర్మలమైన వాతావరణంలో సరిగేసు వేడుకలు

### కులమతాలకు అతీతంగా భారీగా తరలివచ్చిన భక్తులు -జన సందోహంతో నిండిన పీర్ల చావిడిల ప్రాంగణాలు

### అగ్నిగుండంలోని నిప్పు కణాలపై నడిచి భక్తిని చాటుకున్న యువకులు





**కొమరోలు పెన్ పవర్ జులై 16**



కొమరోలు మండలంలోని పలు గ్రామాలలో గల పీర్ల చావీడులలో మంగళవారం పగలు సరిగేసు వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం చిన్న సరిజేసు వేడుకలు నిర్వహించగా సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు చిరుజల్లులు కురియడంతో చిన్న సరికేసు వేడుకల నిర్వహణకు కొంత అంతరాయం కలిగింది. దీనితో భక్తులు కొంత నిరాశకు గురయ్యారు. అయితే రాత్రి పది గంటల నుంచి వాతావరణం అనుకూలించడంతో ముసావర్లు చిన్న సరికేసి వేడుకలను నిర్వహించారు. ఆ సందర్భంగా పీర్లను పురవీధులలో ఊరేగించారు. కాగా మంగళవారం పగలు సరిగేసు సందర్భంగా పీర్లను సాయంత్రం ఐదు గంటల నుంచి వేడుకలు ప్రారంభమయ్యాయి. వాతావరణం కూడా నిర్మలంగా ఉండటంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అయితే ఆకాశం మేఘాలతో నిండి జల్లులు కురవడంతో భక్తులు, నిర్వాహకులు ఆందోళనకు గురయ్యారు. ఆ తర్వాత వాతావరణం అనుకూరించడంతో రాత్రి పది గంటల వరకు వీధులలో ఊరేగింపు నిర్వహించారు .పగలు సరిగేసు సందర్భంగా కొమరోలు లోని పెద్ద పీర్ల చావిడి వద్ద పలువురు యువకులు భక్తి తో నిండిన పూనకంతో అగ్నిగుండంలోని నిప్పు కణాలపై పరిగెత్తి తమ భక్తిని చాటుకున్నారు. మరికొందరు యువకులు పీర్లు ఎత్తుకొని అగ్నిగుండం లోని నిప్పుకణాలపై పరిగెత్తారు. పీర్లను వీధులలో ఊరేగించగా భక్తులు కార్యకర్తలు సమర్పించి పూజలు చేశారు .వరుణ దేవుడు కరుణించి బుధ వారం జరిగే పెద్ద సరిగేసుకు, గురువారం నిర్వహించే షహదత్ వేడుకలకు ప్రశాంత వాతావరణ కల్పించాలని, మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని ముజావర్లు, భక్తులు వరుణ దేవునదేవున్ని ప్రార్థిస్తున్నారు. కొమరోలు మండలంలోని పలు గ్రామాలలో కూడా మొహరం వేడుకలు ఘనంగా సాగుతున్నాయి.

## అగ్ని బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేయూత



**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల జులై 16**

అగ్ని బాధితులకు కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం దిండు వారి పాలెం లో అక్కిరాజు దిబ్బ కాలనీ లో జరిగిన అగ్ని ప్రమాదస్తులకు రెడ్ క్రాస్ వారు తాత్కాలిక గుడారానికి పట్టా, వంట సామాగ్రి నీ అందించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం చైర్మన్ ఇన కొల్లుపోలీసు రావు మాట్లాడుతూ విద్యుత్తు వాడకం పట్ల తగు జాగ్రత్తగా కలిగి ఉండాలని సూచించారు. అనంతరం బాధ్యతలకు పట్టాను, వంటసామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో బాధితులు యేసు, జ్యోతి, రెడ్ క్రాస్ సభ్యులు ఎం ఓభద్య, జి వెంకటరెడ్డి, బి జీవన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సుజనా చౌదరిని కలిసిన బైరెడ్డి, దారపనేని

**పెన్ పవర్ పామూరు జూలై 16**

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు వై సుజనా చౌదరిని మంగళవారం విజయవాడలో తాడిగడప లోని క్యాంపు కార్యాలయంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పట్టు వస్త్రంతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి తో భేటీ అనంతరం బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ క్రియాశీలక రాజకీయాలలో రాజ్యసభ సభ్యులుగా, కేంద్ర సహాయ మంత్రిగా చేశారని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి శాసనసభ అభ్యర్థిగా పోటీచేసి ఘన విజయం సాధించారని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి జెండా రెపరెపలాడేందుకు సుజనా చౌదరి అహర్నిశలు కృషి చేశారని బైరెడ్డి జయరామిరెడ్డి, దారపనేని చంద్రశేఖర్ కొనియాడారు.



# వైద్యాధికారులు, సిబ్బంది ఉత్తమ సేవలకు గుర్తింపు

### జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన లింగసముద్రం పీహెచ్ సి -వైద్యాధికారులు, సిబ్బందికి అభినందనలు

### ఆరోగ్య సేవలకు పీహెచ్ సి కి రావాలని డా.రమేష్, డా. అనూరాధల వినతి



**లింగసముద్రం పెన్ పవర్, జూలై 16**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఇటీవల ప్రకటించిన గ్రేడులలో లింగసముద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లాలో మొదటి స్థానం, రాష్ట్ర వ్యాప్తంగా 285వ స్థానం పొందడంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు జిల్లా ఉన్నతాధికారులు, స్థానికఅధికారులు, ప్రజలు వైద్యాధికారులు డా.పి రమేష్, డా.ఎ అనూరాధ, సీహెచ్ జి శ్రీనివాసులు, ఆరోగ్య సిబ్బందిని అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం డా. రమేష్ మాట్లాడుతూ, పీహెచ్సీలో తనతో పాటు మరో వైద్యాధికారి డా. అనూరాధ, స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టు, ల్యాబ్ టెక్నీషియను, ఏఎన్ఎంలు, ఎంఎలెచ్పీలు, ఆశా వర్కర్లు అంకితభావంతో పని చేయడం వల్లే ఈ గుర్తింపు లభించిందన్నారు.ఇది తమకం దరికీ మరింత బాధ్యత



పెంచిందన్నారు. ఈ వైద్యశాలలో కాన్పులు చేయించుకోవాలని గ్రామాలలో ఏఎన్ఎంలు, ఎంఎలెచ్పీలు, ఆశా వర్కర్ల ద్వారా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇక్కడ కాన్పు చేయించుకొంటే ప్రభుత్వం రూ.5 వేలు నగదు ఇవ్వడంతో పాటు, బేబీ కిట్లు అందించడం జరుగుతుం దన్నారు.2024-25 ఆర్థిక సంవతరంలో ఇప్పటి వరకు 11 మందికి కాన్పులు చేసినట్టు చెప్పారు. అదేవిధంగా వైద్యశాలలో ప్రతిరోజూ 80 మంది నుండి 100 వరకు రోగులు వస్తారని చెప్పారు. అలాగే 100 నుంచి 110 ఆరోగ్య సమస్యలతో వచ్చే వారికి ల్యాబ్లో 62 రకాల రక్త పరీక్షలు, 172 రకాల మందులు రోగులకు ఉచితంగా పంపిణీ చేస్తారని చెప్పారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అద్భుతంగా నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను అభినందించిన ఏ. ఎస్. ఐ. ఓ. శ్రీనివాసులు



**కావలి పెన్ పవర్ జులై 16**

హైదరాబాద్ నగరంలో మనం ఫౌండేషన్ వారు రెండు నెలల క్రితం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపకులు వారి కుమార్తె నాట్య గురువు గంగపట్నం లిఖితకు పద్మ ప్రతిభ అవార్డు అందుకున్నారు. అదేవిధంగా పట్నం లిఖిత శిష్యులు ప్రదర్శించిన శ్రీ శ్రీనివాస కళ్యాణ నృత్య రూపం ఎందరినో అలరింప చేసింది ఎందరో మనలో పొంది కావలి కి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన అందుకు మంగళవారం ఇంజమూరు ఏఎస్ఐగా నిధులు నిర్వహిస్తున్న ఓ శ్రీనివాసులు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో సురేంద్రను, నాట్య గురువు గంగపట్నం లిఖితను ఘనంగా సన్మానించారు. అనంతరం నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు అభినందనలు తెలిపి అందరికీ స్వీట్ బాక్సు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవ సంస్థ నాయకులు నృత్యం చేసిన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఖాదర్ వలీ..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,16**

ఎస్కే ఖాదర్ వలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం అసోసియేషన్ కార్యాలయంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ప్రధాన కార్యదర్శిగా షేక్ అన్వర్ భాష, షేక్ గౌస్ బాషా (బాబు ), షేక్ ఫరూక్,కోశాధికారిగా ముల్లా షర్బాని సాహెబ్, కార్యదర్శి గా షేక్ అయూబ్, సంయుక్త కార్యదర్శిగా సయ్యద్ నాగుర్, సహాయ కార్యదర్శిగా షేక్ గౌస్, ప్రచార కార్యదర్శిగా కేపీ గౌస్ బాషా ఎన్నికయ్యారు. వీరితో పాటు గౌరవ అధ్యక్షులు గా హాజీ ఖాసీం సాహెబ్, గౌరవ సలహాదారులుగా పఠాన్ ఖాసీం ఖాన్ ఎంపికయ్యారు.ఎన్నిక కాబడిన నూతన కమిటీ సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు ఎండి రఫి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింలలో అనేకమంది చేతి వృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని,ఎంత కష్టం చేసినా కడుపులు నిండే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు పక్కన వ్యాపారాలతో పాటు మరమ్మత్తుల పనులు చేసుకుంటూ బతుకులు వెళ్ళదీస్తున్నారని చెప్పారు.అలాంటి ముస్లిం సమాజానికి అండగా ఉండాలని, ప్రభుత్వపరంగా వచ్చే పథకాలు అందే విధంగా చూడాలన్నారు.



# ఆటోనగర్ పూర్తి చేసి చిలకలూరిపేటకు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తాం

**ఏపీఐఐసీ అధికారులతో కలిసి ఆటోనగర్‌ను పరిశీలించిన ప్రత్తిపాటి -బుధవారం సాగర్ కుడి కాల్వ ద్వారా తాగునీటికి 5 టీఎంసీల విడుదల**

**సోమ లేదా మంగళవారానికి చిలకలూరిపేట చెరువుకు సాగర్ జలాలు...**









**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 16**

నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన ఆటోనగర్‌ను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేసి చిలకలూరిపేటకే ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తామని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సకల సౌకర్యాలతో త్వరలోనే లబ్ధిదారులకు అక్కడ కేటాయించిన ప్లాట్లు కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. చిలకలూరిపేట మండలం పోతవరం వద్ద ఆటోనగర్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. తెదేపా గత ప్రభుత్వం 2016లోనే ఈ ఆటోనగర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు చేపట్టామని, ఆటోమొబైల్స్ యూనిట్ల ఏర్పాటుకు ఏపీఐఐసీ 42.30 ఎకరాల భూమి కూడా కేటాయించిందన్నారు ప్రత్తిపాటి. నాడు రూ.50 కోట్లతో తొలిదశలో రహదారులు, విద్యుత్ స్తంభాలు, అంతర్గత మురుగు కాల్వలు పూర్తి చేసినా 2019లో ప్రభుత్వం మారడంతో ఆ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆటోనగర్ పనులు తిరిగి పట్టాలెక్కించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఏపీఐఐసీ డీజడ్ఎం జీవన్, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన డీజడ్ఎం దొరబాబుతో చర్చించారాయన. ఆటోనగర్‌కు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. ఫేజ్-1, ఫేజ్-2లను కలిపి మధ్యలో ఉన్న భూముల రైతులు ముందుకొస్తే వాటిని కూడా అభివృద్ధి చేయాలని, గత పాలకుల్లా ఎవరిపై ఒత్తిడి మాత్రం చేయమని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు. నాడు తొలి దశ పనులతో పాటు లబ్ధిదారులను కూడా ఎంపిక చేశామన్నారు. కానీ తర్వాత ఈ ఆటోనగర్‌కే కాదు ఇంకొక ఆటోనగర్‌కు కూడా స్థలం ఇస్తామని చెప్పిన వైకాపా అవన్నీ మరిచిపోయి ప్రజల్ని మోసం చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వం మారడంతో ఇంతకాలానికి ఆ గ్రహణం వీడిందన్నా రు. టాటా, మహీంద్రా కంపెనీల తరహా జీపులు తయారుచేసే శక్తి సామర్థ్యాలు ఉన్న కార్మికులు ఇక్కడ ఉన్నారన్నారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన ఆటోనగర్‌ను ఎందుకు నిర్లక్ష్యం చేశారో వారికే తెలియాల్సనారు. ఎంఎస్ఎంఈలో ఏమైతే ప్రయోజనాలు ఉన్నాయో వాటితో పాటు ఏపీఐఐసీ ద్వారా వచ్చే ప్రయోజనాలను తీసుకుంటామని వివరించారు. ఇక్కడి కార్మికుల్లో ఎక్కువమంది పేదలు, ముస్లిం మైనార్టీలు ఉన్నారన్నారు. వారందరికీ అనువుగా ఉంటే తప్ప ఇక్కడికి రారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లి ఎంతమేరకు వారికి రాయితీలు ఇప్పించాలో అంత ఇప్పిస్తామన్నారు. ఎంఎస్ఎంఈ ద్వారా స్టేట్ జీఎస్టీ 9% ఐదేళ్లు ఉచితంగా ఇప్పిస్తామంటున్నారని తెలిపారు. ఐదేళ్లు రాయితీ ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రాయితీ, అభివృద్ధి కూడా చేయాల్సి ఉందన్నారు. ఎంఎస్ఎంఈలో ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం వరకు రాయితీ వస్తుందన్నారు. 3 శాతం వడ్డీ రాయితీలు ఉన్నాయన్నారు. అదేవిధంగా ఎంఎస్ఎంఈ, ఏపీఐఐసీ, రాష్ట్ర ప్రభుత్వం అయితే 25 పైసలకే రుణాలు ఇప్పించే సౌకర్యం ఉందని ఏపీఐఐసీ అధికారులు చెప్పారన్నారు ప్రత్తిపాటి. విద్యుత్ ఛార్జీలను యూనిట్‌కు రూపాయి తగ్గించే సౌకర్యం కూడా ఉందని చెప్పారని, ఏది ఏమైనా రాయితీలు ఎక్కువ ఉంటే తప్ప ఈ ఆటోనగర్ ముందుకు వెళ్లే అవకాశం లేదన్నారు. ధర కూడా తగ్గించమని చెబుతున్నారన్నారు. గతంలో స్క్వేర్ మీటర్ రూ.1096 పెట్టారని, కానీ ఆ ధర ఎక్కువగా ఉందని చెబుతున్నారని, కాబట్టి వీటన్నింటిపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడిన తర్వాత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి చిలకలూరిపేట ఆటోనగర్ ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఆయనకు వివరించి ఏవిధంగా రాయితీలు కల్పించాలో చర్చిస్తామన్నారు. ఈ ఆటోనగర్‌లో మొత్తం 42.30 ఎకరాల్లో 613 ప్లాట్‌లు ఉన్నాయన్నారు. 613 మంది కార్మికులకు ఇవ్వొచ్చని తెలిపారు. ఏదైనా పెద్ద షెడ్డు నిర్మాణం చేసుకోవాలంటే 2, 3ప్లాట్‌లు కూడా తీసుకోవచ్చన్నారు. దానికి అనుగుణంగా యూనియన్ బ్యాంకు కూడా సిద్ధంగా ఉందన్నారు. నెల రోజుల్లో దీనికి ఒక కార్యాచరణ, కార్యరూపం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. గతంలో కొందరు ప్లాట్‌ల కోసం డబ్బులు కట్టి వెనక్కి తీసుకున్నారని, ప్రస్తుతం వారి ఆలోచనలు ఏవిధంగా ఉన్నాయో పరిగణనలోకి తీసుకుంటాం అన్నారు. మొత్తం మీద ఆటోనగర్ ఏర్పాటుతో చిలకలూరిపేటను ప్రత్యేక స్థానంలో నిలబెట్టడమే తమ లక్ష్యమన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. తాగునీటి అవసరాల దృష్ట్యా ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే సాగర్ కుడి కాల్వ ద్వారా 5 టీఎంసీలను విడుదల చేయాలని ఆదేశించారని ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేట చెరువులను పరిశీలించిన తర్వాత ఇదే విషయమై నిన్న జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కార్యదర్శి సాయిప్రసాద్‌తో మాట్లాడినట్లు చెప్పారు. బుధవారం సాగర్ కుడి కాల్వ ద్వారా నీటిని విడుదల చేస్తారని, సోమ లేదా మంగళవారానికి చిలకలూరిపేట చెరువుకు జలాలు చేరే అవకాశం ఉందన్నారు. దానికి తగిన విధంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించామన్నారు. నిన్న రాత్రి నుంచే పట్టణానికి నీటి సరఫరాను పెంచాలని సూచించామన్నారు. గత పాలకుల తప్పిదాల వల్లనే నెల రోజులుగా పట్టణ ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. రాబోయే 15 రోజుల తర్వాత చిలకలూరిపేట మంచినీటి సమస్య కూడా పరిష్కారం కాబోతుందన్నారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులతో సమావేశం...



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 16**

జనసేన పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సభ్యులతో సమావేశం నిర్వహించిన తోట రాజా రమేష్. అనంతరం రాజ రమేష్ మాట్లాడుతూ మూడు విడతలుగా విజయవంతమైన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ నాలుగో విడతగా ఈనెల 18వ తేదీన మొదలై 28వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. గతంలో క్రియాశీల సభ్యత్వం తీసుకున్న వారు కూడా రెన్యువల్ చేసుకోవాల్సిందిగా కోరారు. క్రియాశీలక సభ్యత్వానికి కావలసినవి ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నెంబర్, 500 రూపాయల నగదు అన్నారు. క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం వలన 5 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా, 50 వేల రూపాయల వరకు ప్రమాద సమయంలో వైద్య ఖర్చుల బీమా, జనసేన పార్టీ ఏర్పాటు చేయబోయే కమిటీలలో ప్రాధాన్యత ప్రయోజనాలు ఉంటాయని అన్నారు. నాలుగవ విడత లోను బలమైన స్ఫూర్తితో జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గంలో సమిష్టిగా ముందుకు తీసుకువెళ్లి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, పార్టీ ముఖ్యులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు సేవించడం కలిగి ఉండడం చట్టపరంగా నేరము

**మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దు**

**సీఐ. రామా నాయక్, పామూరు**

**పెన్ పవర్ పామూరు జూలై 16**



మత్తు పదార్థాలు వాడకం ప్రాణాలకు హానికరమని, యువత వాటికి దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని పామూరు సర్కి ల్ ఇన్స్పెక్టర్ ఎం. రామ నాయక్ సూచించారు. మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ. రామా నాయక్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడిన కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని ఆయన తెలిపారు. రోజంతా కష్టం చేసి సంపాదించిన డబ్బులను మత్తు పదార్థాల కొనుగోలుకు వెచ్చిస్తున్నారన్నారు. ఇతర అవసరాల కోసం డబ్బులు లేక కుటుంబాలు నానా అవస్థలు పడుతున్నారని, సరైన ఆహారం తీసుకోకపోవడంతో అనారోగ్యం బారినపడుతున్నారని ఆయన తెలిపారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల మానసిక సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రులకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. యువత మత్తు పదార్థాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటి జోలికి వెళ్లకుండా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సీఐ. రామా నాయక్ తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలు సేవించిన , కలిగి ఉన్న , అమ్మితే కఠిన చర్యలు పామూరు సర్కిల్ పరిధిలో ఎవరైనా గుట్టు చప్పుడు కాకుండా ప్రాణాంతకమైన మత్తు పదార్థాలు విక్రయించినా, కొనుగోలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ. రామా నాయక్ హెచ్చరించారు. మత్తు పదార్థాల సమాచారం ఉంటే ప్రజలు పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సీఐ. రామా నాయక్ కోరారు.

# ఘనంగా మండవ మురళీకృష్ణ జన్మదిన వేడుకలు...

**తరలివచ్చిన స్నేహితులు, పోటాపోటీగా శుభాకాంక్షలు తెలిపిన శ్రేయోభిలాషులు.. -నగరంలో పలుచోట్ల సేవా కార్యక్రమాలు..**

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,16**

సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్,ఐటీసీ కాంట్రాక్టర్ మండవ మురళీకృష్ణ జన్మదిన వేడుకలు అభిమానులు, శ్రేయోభిలాషుల ఆనందోత్సాహాల మధ్య అత్యంత ఘనంగా అట్టహాసంగా జరిగాయి.మండవ మురళీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆవరణలో కంటి వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు జరిపి ఉచితంగా కళ్ళజోళ్ళ అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యాలయంలోని దివ్యాంగులు మండవ మురళీకృష్ణ ను ఘనంగా సత్కరించారు.అనంతరం ఒంగోలు మాతా శిశు వైద్యశాలలో చిక్కాల కిరణ్ కుమార్,దొంత శ్రీనివాస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పండ్లు కాయలు పంపిణీ కార్యక్రమం మండవ మురళీకృష్ణ చేతుల మీదుగా అందజేశారు.శివం శరణాలయంలో,శరణాలయం నిర్వాహకులు గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన అనంతరం పేద విద్యార్థులకు బుక్స్ పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం చేశారు.అనంతరం లాస్య రెస్టారెంట్లో అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకను కట్ చేశారు.ఒంగోలు నగరంలోని పలుచోట నుండి పెద్ద ఎత్తున అభిమానులు స్నేహితులు టిడిపి, జనసేన కార్యకర్తలు హాజరై శాలువాలతో బొకేలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండవ మురళీకృష్ణ సేవలను పలువురు కొనియాడారు.జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ ,మండవ మురళీకృష్ణ తనయుడు సాయి సుందర్ ,గుండ్లకమ్మ సాహిత్య సేవా సమితి అధ్యక్షులు మండవ సుబ్బారావు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు,సిటిజెన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు,చైతన్య స్వర భారతీ అధ్యక్షులు నూక తోటి శరత్ బాబు, రెడ్ క్రాస్ మహిళా విభాగం నాయకులు కోచూరి శ్రీదేవి , వడ్డెంపూడి సుజాత, మండవ లావణ్య ,సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్టు నిర్వాకులు షహనాజ్,సర్దార్ భాష, విద్యార్థి జేఏసీ నాయకులు రాయపాటి జగదీష్,గొల్లపూడి రవి, సుబ్బు, బి. వెంకట్,నేరెళ్ల శ్రీనివాసరావు, నల్లూరి మోహన్ రావు ,డాక్టర్ కమల్ హాసన్, డాక్టర్ మండవ ప్రజ్ఞ, డాక్టర్ రాజ్ విముల్ తదితరులు పాల్గొన్నారు.







# బొప్పూడి కొండపై వెంకటేశ్వరస్వామికి ప్రత్తిపాటి ప్రత్యేక పూజలు





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 16:**

రాష్ట్రంలో మొదలైన అభివృద్ధి యజ్ఞానికి ఎలాంటి విఘ్నాలు కలగకూడదని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. బుధవారం విశిష్ఠమైన తొలి ఏకాదశిని పురస్కరించుకుని చిలకలూరిపేట మండలం బొప్పూడి కొండపై ఉన్న శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముందస్తు పూజలు చేసి ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందుకున్నారు. తొలి ఏకాదశి పర్వదినం ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి మంచిని తలపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి ఆ దేవుడి ఆశీస్సులు ఎప్పుడూ మెండుగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన నెల వ్యవధిలోనే ఇచ్చిన హామీల్లో సింహభాగం అమలు చేస్తూ ప్రజలకు చేరువయ్యామని, ఆ అక్కసుతోనే అసత్య ప్రచారాలకు దిగుతున్న వైకాపా, వాళ్ల అధ్యక్షుడు జగన్ రెడ్డికి ఇకనైనా మంచి బుద్ధిని ప్రసాదించాలని కూడా ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. అంతకు ముందు బొప్పూడిలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్‌ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మర్యాదపూర్వకంగా కలిశారు. తన స్వగ్రామం బొప్పూడికి వచ్చిన జస్టిస్ బి.కృష్ణమోహన్ దంపతులను ప్రత్తిపాటి పుల్లారావు శాలువాతో సత్కరించారు.

# శ్వేతపత్రంలో వెల్లడైన

# వైసీపీ భూకబ్జాల భాగోతం...

**భూకబ్జా బాధితులకు భరోసాపై హర్షం**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 16**



దోచుకోవటం, దాచుకోవటమే జగన్ నైజమని, ఆయన హయంలో జరిగిన అభివృద్ధి శూన్యమని జనసేన సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేస్తున్న శ్వేతపత్రాలతో జగన్ పారిపాలన కాలంలో కొనసాగిన అవినీతి బట్టబయలౌతుందని పేర్కొన్నారు. వైసీపీ నేతలు భూములు, సహజవనరులను అడ్డగోలుగా దోచేశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో సహజవనరుల దోపిడీ'పై సీఎం శ్వేతపత్రంలో అడ్డగోలు దోపిడి బయట పడతుంటే అవినీతికి పాల్పడ్డ వైసీపీ నేతల్లో అలజడి మొదలైందన్నారు.

**జగనన్న కాలనీలంటూ వేలకోట్లు నొక్కుసారు...:** వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరుతో తీవ్రమైన అవినీతి చోటు చేసుకుందని బాలాజి అరోపించారు. పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన 10 వేల ఎకరాలను బలవంతంగా లాక్కున్నారని వెల్లడించారు. .వైసీపీ నాయకులు ముందుగానే భూములను తక్కువ ధరకు కొనేసి, రెండింతల ధరకు ప్రభుత్వానికి విక్రయించారని . ఆ భూములు ఇళ్ల స్థలాలకు పనికిరావని తెలిసినా పేదలకు కేటాయించారని, ఆ భూముల లెవెలింగ్ పేరుతోనూ దోచుకున్నారని విమర్శించారు. ఇదే తరహాలో చిలకలూరిపేట నియోజకవర్గంలోనూ మాజీ మంత్రి విడదల రజిని తీవ్రమైన అవినీతికి పాల్పడ్డారని, ఈ విషయంపై రైతులు కూటమి ప్రభుత్వంలో గళమెత్తితే కొంతనగదు వెనుక్కు ఇచ్చారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం పంచభూతాలను సైతం మింగేసిందని, భూములు, గనులు, ఎర్రచందనం, అటవీ సంపదను భారీ ఎత్తున దోచేసిందని విచారణలో వెల్లడిందన్నారు.

**భూకబ్జా బాధితులకు భరోసా..:** గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు లాక్కున్న భూములను తిరిగి బాధితులకు అప్పగిస్తామని సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించటం పట్ల బాలాజి హర్షం వ్యక్తం చేశారు. ఇందువల్ల వేలాది మంది పేద రైతులకు మేలు జరుగనుందన్నారు. సీఎం భూ కబ్జాల వివరాలు ప్రభుత్వానికి తెలియజేస్తే వాటికి రక్షణ కల్పిస్తామన్నారని, అవసరమైతే న్యాయపోరాటం చేసి, బాధితులకు సాంత్వన చేకూరుస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

# సమిష్టిగా కలిసి చీరాల నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

**చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య**









**చీరాల, జూలై 16,పెన్ పవర్**

టీడీపీ, బిజెపి, జనసేన పార్టీల శ్రేణులు, అందరూ సమిష్టిగా కలిసి, చీరాల నియోజక వర్గా న్ని అభివృద్ధి చేసుకుందామని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య,పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చీరాల రోటరీ క్లబ్ హాలు నందు, జనసేనపార్టీ, భారతీయ జనతా పార్టీల సం యుక్త ఆధ్వర్యంలో, ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా హాజరైన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ, కూటమి పార్టీల నేతలు చీరాల నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారా లు అందించాలని కోరారు.ఈ సందర్భంగా జన సేన, బిజెపి నాయకులు శాలువాలు కప్పి , పుష్పగుచ్ఛాలు అందజేసి, గజ మాలలతో ఎమ్మెల్యే కొండయ్య ని ఘనంగా సత్కరించారు. కా ర్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బండారు పల్లి హేమంత్ కుమార్, మువ్వల వెంకటరమణారావు, అరవపల్లి కుమార్, శంకర శెట్టి నాగేశ్వర రావు, జనసేన సీనియర్ నాయ కులు మామిడాల శ్రీనివాసరా వు, ఆలా అనిల్ కుమార్, ఉగ్గి రాల మార్కండేయులు, హను మకొండ కిషోర్, అడ్వకేట్ రా మారావు, తోట రాజశేఖర్, పల వల శీను, కస్తూరి, పుల్లయ్య నాయుడు, నాగేశ్వరరావు, జి శేషు, పృథ్వి వెంకటేశ్వర్లు, టీడీ పీ పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, గంజి పురుషో త్తం, కౌతవరపు జనార్ధన్, ఎం ఆర్ఎఫ్ రమేష్, జన సైనికులు, బిజెపి నాయకులు, తెలుగుదే శం పార్టీ నాయకులు, ఆయా పార్టీల కార్యకర్తలు, అభిమాను లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల వద్దకే ప్రభుత్వ పాలన

### అర్హులందరికీ సంక్షేమ ఫలాలు -ఏ సమస్య వచ్చినా మీ సోదరుడిగా అండగా ఉంటా

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్











**కందుకూరు పెన్ పవర్, జూలై 16**

ప్రజలు అధికారుల వద్దకు రావలసిన అవసరం లేదని ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తుందని, ఇది ప్రజా ప్రభుత్వమని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఒకటవ వార్డు ఏకలవ్య నగర్ (ఎస్టీ కాలనీ) లో విద్యాశాఖ సహకారంతో, జిల్లా గిరిజన సంక్షేమశాఖ(ఐటీడీఏ) ఆధ్వర్యంలో, గిరిజనులకు ఆధార్ నమోదు కేంద్రాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు,సబ్ కలెక్టర్ జి.విద్యాధరి ప్రారంభించారు.

జనార్ధనకాలనీ ప్రాంతంలో ఎస్టీలకు అనేక సంవత్సరాల నుంచి ఆధార్ కార్డు లేకపోవడం, దానితో వారు సంక్షేమ పథకాలకు దూరంగా ఉండవలసి వచ్చిన నేపథ్యాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గతంలోనే గుర్తించారు. ఎన్నికల ప్రచారంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న తరుణంలో అక్కడ నివసిస్తున్న ఎస్టీలు తమకు ఆధార్ కార్డులు ఇప్పించవలసిందిగా మొర పెట్టుకోగా, మంగళవారం ఆధార్ అధికృత సెంటర్ ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ, పేదవాడి సమస్యలను తీర్చడమే తమ ప్రథమ ప్రాధాన్యమన్నారు. సిబ్బంది స్థానిక ప్రజల వద్దకే వచ్చి కార్డులు జారీ చేయడం, మంచి కార్యక్రమం అన్నారు. వీటితోపాటు బర్త్ సర్టిఫికెట్లు ఇక్కడే జారీ చేస్తారని ఎమ్మెల్యే తెలియజేశారు. ఎస్టీ ప్రజల కష్టసుఖాలు తనకు తెలుసున్నారు. వారి అభ్యున్నతి కోసం పాటుపడాలనే ఉద్దేశంతోనే పట్టణ శివారు ప్రాంతంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అనాది నుండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేసిన పార్టీ అని నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆనాడు ఎస్టిలకు స్వర్గీయ ఎన్టీఆర్ పక్కా ఇళ్లను కట్టించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. నియోజకవర్గంలోని మండలాల్లో కూడా త్వరలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. ఆధార్ కేంద్రంలో బర్త్ సర్టిఫికెట్లు, కొత్త ఆధార్ కార్డుల జారీ, పాత ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్, పేర్లలో తప్పులు సరిచేయడం, బయోమెట్రిక్ అప్డేట్, 5 సంవత్సరాల పిల్లలకు చైల్డ్ ఆధార్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

ఆధార్ నమోదు కేంద్రంలో స్టేట్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో స్థానిక పేదలకు, ఎస్టీలకు జీరో బ్యాలెన్స్ అకౌంట్లు కూడా అక్కడికక్కడే ఇవ్వడం జరుగుతుందని ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. సమస్యను తెలియజేసిన వెంటనే, ఇలాంటి కేంద్రాన్ని ఏర్పాటు చేయించిన సబ్ కలెక్టర్ కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. సబ్ కలెక్టర్ విద్యాధరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ అవసరమన్నారు. విద్యార్థుల చదువులకు, స్కాలర్షిప్ లకు, మెడికల్ బిల్లులు, రియంబర్స్మెంట్ కు ఆధార్ సేవలు అవసరమవుతాయన్నారు. ఎమ్మెల్యే సూచన మేరకు ఇక్కడ ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. కందుకూరు మున్సిపల్ కమిషనర్ కె.వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు ఎర్రవడ్డిపాలెం, తూర్పువడ్డిపాలెం, గుర్రంవారిపాలెం, జనార్ధన కాలనీ సచివాలయాల్లో, ఆధార్ ఎన్ రోల్ మెంట్ కేంద్రాలు పనిచేస్తాయన్నారు. ఈ సేవలను పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. కాగా ఈరోజు, కేంద్రం వద్దనే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి స్థానికులకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో పరిమళ, తహసిల్దార్ పూర్ణ చంద్రారెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధుబాబు, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, మాదాల మాల్యాద్రి, చుండూరి శ్రీను, షేక్ మున్నా, పులి నాగరాజు, ముప్పవరపు వేణు, అత్తంటి శివకృష్ణ, పాలేటి కోటేశ్వరరావు, ముచ్చు వేణు, కళ్యాణ్, కూనం నరేంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం రెండు వార్డ్ లో చెరువు అలుగు వాగులో, మూడు రోజుల నుంచి జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. కందుకూరు పట్టణం తో పాటు నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి ప్రజలు తరలివచ్చి ఆధార్ తదితర సేవలను వినియోగించుకున్నారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ఆక్స్ ఫర్డ్ ధ్యేయం -చైర్మన్ ఉన్నం భాస్కరరావు






**కందుకూరు పెన్ పవర్, జూలై 16**

పేద,మధ్య తరగతి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ విద్య ను అందించి ఐఐటి ర్యాంకర్లు గా తీర్చిదిద్దడమే మా ధ్యేయం అని ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు పేర్కొన్నారు. మంగళవారం ఆక్స్ఫర్డ్ క్యాంపస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ కందుకూరు ఆక్స్ఫర్డ్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థి శ్యామ్ సిద్విలాస్ జాతీయ స్థాయిలో నిర్వహించబడిన జేఈఈ అడ్వాన్స్ -2024 లో ఆల్ ఇండియా ర్యాంక్ 2204 సాధించి ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఐఐటి ధార్వాడ లో సి ఎస్ ఈ బ్రాంచ్ నందు సీటు సాధించినట్లు తెలిపారు. మొట్టమొదటిసారిగా కందుకూరు విద్యా రంగ చరిత్రలో ఇంటర్మీడియట్ తో పాటు ఇంటిగ్రేటెడ్ ఐఐటి ప్రోగ్రాం ద్వారా మా విద్యార్థి శ్యామ్ సిద్విలాస్ ఐఐటీలో సీటు సాధించడం జరిగిందని ఆక్స్ఫర్డ్ ఐఐటి- మెడికల్ అకాడమీ ప్రణాళికతోనే ఇది సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, తల్లితండ్రులను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. అనంతరం ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల తరఫున ఆ విద్యార్థికి 50,000 రూపాయల నగదును బహుమతి గా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు, ప్రిన్సిపాల్స్ షాహుల్ హమీద్, ఇర్ఫాన్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కౌలు రైతులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ

**కందుకూరు పెన్ పవర్, జూలై 16**

మండలంలోని ఓగూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలోపంట సాగు చేసే కౌలు రైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ (సిసిఆర్సి - క్రాప్ కల్టివేటర్ రైట్ కార్డ్స్) పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రాము మాట్లాడుతూ పంట సాగు చేసే ప్రతి రైతు ఖచ్చితంగా గ్రామ రెవెన్యూ అధికారినీ సంప్రదించి యజమాని పట్టాదారు పాసు పుస్తకం, ఇద్దరివీ ఆధార్ కార్డులు, కౌలు రైతు ఫోటో తో దరఖాస్తు చేసుకొని సాగు ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చు అని తెలిపారు. పంట సాగు ధ్రువీకరణ పత్రం అనేది భూ యజమానులకు పంట సాగుదారులకు మధ్య జరిగే ఒప్పందం అని, దీని కాల పరిమితి 11 నెలలు మాత్రమే ఉంటుంది అని తెలియజేసారు. రాబోయే కాలంలో కౌలు రైతుకు వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీతో విత్తనాలు, పంట నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్ట పరిహారం, ఇన్ పుట్ సబ్సిడీ,పంట బీమా , అన్నదాత సుఖీభవ, పంట రుణాలు సున్నవడ్డీ పొందవచ్చని, పంట పండిన తర్వాత పంటను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకొనుటకు అవకాశం ఉందని , కావున కౌలు రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. పై కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె. శరత్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి ఏ.శివ శంకర్ , గ్రామ పంచాయితీ సెక్రటరీ ఏమ్. నాగదుర్గ, గ్రామ రైతులు పాల్గొన్నారు.




## ఎస్టీలకు ఆధార్ కార్డులు ఇవ్వడం అభినందనీయం

### ఎమ్మెల్యే ఇంటూరికి ధన్యవాదాలు తెలిపిన దుర్గాప్రసాద్




**కందుకూరు పెన్ పవర్ జూలై 16:**

కందుకూరు నియోజకవర్గం లో ఉన్న ఎస్టీ యానాదులకు ఆధార్ కార్డులు విషయంలో ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారం దిశగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు చర్యలు తీసుకోవడం ఆనందంగా ఉందని ఎస్టీ యానాదుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు చేవూరి దుర్గాప్రసాద్, ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లవరపు సీత ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చేవూరి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ కందుకూరు పట్టణంలోని ఒకటో వార్డు ఏకలవ్య నగర్ లో ఏర్పాటు చేసిన ఆధార్ కార్డ్ సెంటర్ వలన ఎస్టీ యానాదులకు కేవలం ఆధార్ కార్డు లేకపోవడం వలన పిల్లలు స్కూల్లో చేర్చుకోవడం లేదు. ప్రభుత్వం నుంచి వస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అన్నీ కోల్పోతున్నారు. ఈ మొబైల్ ఆధారం కేంద్రం వల్ల ఆధార్ సమస్యలు తొలగిపోయే అవకాశాలు అత్యధికంగా ఉన్నాయని ఇది మా ఎస్ టి యానాదులకు ఒక మంచి శుభ సూచికమని ఆయన అన్నారు. మా సమస్యల పరిష్కార దిశలో ఎమ్మెల్యే శ్రీకారం చుట్టినందుకు మా ఎస్ టి యానాదుల సంక్షేమ సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన అన్నారు.:::



## మొహర్రం పండుగ శుభాకాంక్షలు

### ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, జూలై 16**



తోటివారికోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ జరుపుకునేదే మొహర్రం పండుగ అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ముస్లిం సోదర సోదరీమణులు, మీ కుటుంబ సభ్యులతో కలిసి ఈ పండుగను సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. అల్లాహ్ దయ మీ అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ మరొక్కసారి మొహర్రం పండుగ శుభాకాంక్షలు నాగేశ్వరరావు తెలియజేశారు.

## తొలి ఏకాదశి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, జూలై 16**

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పర్వదినాన్ని జరుపుకోవాలని కోరారు. హిందువుల తొలి పండుగ, తొలి ఏకాదశికి ఎంతో విశిష్టత ఉంది. సంవత్సరంలో వచ్చే 24 ఏకాదసులలో ఆషాడ శుద్ధ ఏకాదశినాటి నుండి, మహావిష్ణువు నాలుగు నెలలపాటు క్షీర సాగరంలో శేషతల్పంపై శయనిస్తాడు. తొలి ఏకాదశి రోజున ఉపవాసం వుండి, జాగరణ చేసి, శ్రీ మహా విష్ణువును పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని పురాణాలు తెలియచేస్తున్నాయి. మహావిష్ణువు అనుగ్రహం, ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## మొహరం పండుగ శుభాకాంక్షలు

### మానుగుంట మహీధర్ రెడ్డి



**కందుకూరు పెన్ పవర్, జూలై 16**

ముస్లిం సోదరులకు మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి మొహర్రం శుభాకాంక్షలు తెలిపారు. త్యాగనిరతికి, సహనానికి మొహర్రం ప్రతీక! అని అన్నారు. ముస్లిం సోదరులు పాటించే మొహర్రం త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక అని అన్నారు. మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి మొహర్రం ప్రతీకగా ఆయన పేర్కొన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్లో మొదటి నెల కూడా మొహర్రం అని మహీధర్ రెడ్డి చెప్పారు. కందుకూరు నియోజకవర్గంలో ముస్లిం సోదర సోదరీమణులు మొహరం పండుగ సంతోషాలతో జరుపుకోవాలని అల్లా దయ అందరి పై ఉండాలని మహీధర్ రెడ్డి ఆకాంక్షించారు.

## తొలి ఏకాదశి శుభాకాంక్షలు

### మానుగుంట మహీధర్ రెడ్డి

**కందుకూరు పెన్ పవర్, జూలై 16**

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. తొలి ఏకాదశితో పండుగలే కాదు వానలు కురిసి వ్యవసాయ పనులు కూడా ఊపందుకుంటాయని పేర్కొన్నారు. దశులకోసం ఎదురుచూడటం ప్రజలకు అలవాటు. ఏడాది పొడుగునా ఉండే 24 ఏకాదశుల్లో, ఆషాఢ శుక్ల ఏకాదశి తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. పూర్వకాలంలో ఈ రోజునే సంవత్సరారంభంగా పరిగణించేవారు. వానకారు మొదలైతే అనారోగ్యాలు తలెత్తడం సహజం. ఉత్తరాయణం కన్నా దక్షిణాయనంలో పండుగలూ పబ్బాలూ ఎక్కువ. లంఖణం పరమ ఔషధం అనే ఉపవాస దీక్షకు నాంది తొలి ఏకాదశి అని అన్నారు. ప్రజలు తొలి ఏకాదశి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole -523225, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, And Published at H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ..





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,16.**

న్యాయవాది పోకాల వెంకట రామారావు మనవరాలు అడపా ధార్మిక శ్రీనిధి పుట్టినరోజు సందర్భంగా ఒంగోలు హౌసింగ్ బోర్డ్ కాలనీలో బొమ్మరిల్లు అనాధ పిల్లల ఆశ్రమంలో దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి పిల్లలకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర కర్నూలు రోడ్డు అభివృద్ధి కమిటీ సభ్యులు మారెళ్ల సుబ్బారావు, బొమ్మరిల్లు ఆశ్రమం వారు పాల్గొన్నారు.

## 54 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహానికి దాసరి శ్రీనివాసులు మిత్ర బృందం విరాళం.



**గుడ్లూరు, పెన్ పవర్, జులై16**

మండలంలోని చెమిడిదపాడు గ్రామ బస్టాండు వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ రామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీ పంచముఖ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణంతో పాటు 54 అడుగుల ఎత్తు విరాట్ విగ్రహానికి కందుకూరుకు చెందిన దాసరి శ్రీనివాసరావు ,అరుంధతి కుటుంబం వారి మిత్ర బృందం హైదరాబాద్ మోడి రవి కుమార్ లు విరాళం ప్రకటించారు. ఈ క్రమంలో ముందుగా రూ:15,116/- విరాళం కందుకూరు శ్రీ లక్ష్మీ వాచ్ అండ్ మొబైల్స్ చక్కా చెన్నకేశవులు ద్వారా ట్రస్ట్ అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతరావు కు పోన్ పే ద్వారా పంపడం జరిగింది. చక్కా చెన్నకేశవులు సూచన మేరకు ట్రస్ట్ కు 6వ అడుగు నిర్మాణానికి విరాళం 59,999/- రూపాయలు మిత్ర బృందం 6 గురు ప్రకటించడం అందుకు గాను 15,116 /రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. దాసరి శ్రీనివాసరావుకు వారి మిత్ర బృందం వారికి సీతా రామ లక్ష్మణ భరత శత్రఘ్న సహిత శ్రీ సువర్చలా పంచముఖ ఆంజనేయస్వామి వారి ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని కోరుకుంటూ ట్రస్ట్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుంచి చాతుర్మాస్య వ్రత దీక్ష ప్రారంభం

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 16**



మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమంలో ఈనెల 17 నుండి నవంబరు 12 వ తేదీ వరకు చాతుర్మాస్య జరుగుతాయని సాధన మండలి అధ్యక్షురాలు బుర్లే అరుణకుమారి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుధవారం ఉదయం గం 9 లకు ఆగమ వర్యులు శ్రీమాన్ దీవి నాగ శేషు వారిచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం ఉభయ భాషా ప్రవీణ హరి అన్నయ్య శాస్త్రి వారిచే ఓంకార పతాకా విష్కరణ జరుగుతుందన్నారు. గం 10 లకు ఆధ్యాత్మిక ఉపన్యాసాన్ని హరి అన్నయ్య శాస్త్రి నిర్వహిస్తారని పేర్కొన్నారు. గం 12లకు కర్పూర యజ్ఞం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. చాతుర్మాస్య నాలుగు నెలలు,రోజుకు ఒక మాల(108)చొప్పున జరుగుతుందని,స్త్రీలు పురుషులు పిల్లలు ఎవరైనా ఈ వ్రతాన్ని చేయవచ్చునని అరుణకుమారి తెలిపారు.జపం చేయదలచిన వారు బి అరుణకుమారి 93981 21610,కోట యశోదాదేవి 76609 73767 నెంబర్లకు తెలియజేయగలరని ఆమె తెలిపారు.

## సాయిబాబా విగ్రహా స్థాపనకు భక్తులు తరలిరండి

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 16**



పట్టణంలోని శ్రీషిరిడి సాయిబాబా దేవస్థానం సమీపంలో శ్రీకృష్ణ విగ్రహం వద్ద 12అడుగుల బాబా విగ్రహమును బుధవారం స్థాపన జరుగుతుందని సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం తెలిపారు, సాయిబాబా విగ్రహాన్ని వేద పండితుడు సంగుబోట్ల ఇందు కుమార్ శర్మ ధర్మపత్ని శ్రీలక్ష్మి విగ్రహాన్ని సమర్పించారని వారు తెలిపారు. ఈసందర్భంగా ఇందు కుమార్ శర్మ మాట్లాడుతూ షిరిడి సాయిబాబా భక్తుడైన తన తండ్రి ఆశయాల కోసం 12అడుగుల సాయిబాబా విగ్రహాన్ని బాబా దేవస్థానం వద్ద ఆవిష్కరించేందుకు నిర్ణయించామన్నారు. కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానం నందు బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు విగ్రహా స్థాపన కార్యక్రమం జరుగుతుందని సాయిబాబా భక్తులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

# ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకున్న ఎంపీపీ పులిరమేష్

సుదూర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణ.

కట్టలను సైతం తొలగించి యథేచ్ఛగా దోపిడీ -పట్టీపట్టనట్టు అధికారుల వ్యవహారం.

సబ్ కలెక్టర్, తహశీల్దార్ కు ఇసుక ఫొటోలు పంపిన ఎంపీపీ







**గుడ్లూరు, పెన్ పవర్, జులై 16**

మండలంలోని రాళ్లపాడు గ్రామ సమీపంలో ఉన్న మన్నేరు వాగులో కొందరు ఇసుకను జేసీబీ సహాయంతో అక్రమంగా త్రవ్వి, టిప్పర్లలో కావలి, ఒంగోలు వంటి తదితర సుదూర ప్రాంతాలకు భారీగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, ఉచిత ఇసుక విధానం ఇదేనా అంటూ ఎంపీపీ పులి రమేష్ ఆరోపణలు చేశారు. మన్నేరులో దప్పలపాడు, రాళ్లపాడు గ్రామాల మధ్య ఉన్న చెక్ డ్యామ్ వద్ద జరుగుతున్న అక్రమ ఇసుక త్రవ్వకాలను ఎంపీపీ పులి రమేష్ తదితరులు మంగళవారం అడ్డుకున్నారు. అక్కడ జరుగుతున్న ఇసుక తవ్వకాలను వాటికి ఉపయోగిస్తున్న వాహనాలను ఫోటోలు తీసి అధికారులకు అందజేయడం జరిగినదన్నారు. గత మూడు రోజుల నుండి ఈ ప్రాంతంలో కట్టలను సైతం తీసివేసి, బాటలు వేసుకొని రాత్రులు ఇష్టానుసారంగా ఇసుకను తరలిస్తున్నారన్నారు. ఇంత పెద్ద స్థాయిలో ఇసుక త్రవ్వకాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఈ విషయంపై తహశీల్దార్ ను అడుగగా అటువంటివి మా దృష్టికి రాలేదని తెలిపారన్నారు. దీనితో సాక్ష్యాలతో కూడిన ఫోటోలను, వీడియోలను తహశీల్దార్ తో పాటు సబ్ కలెక్టర్ కు కూడా పంపించడం జరిగిందన్నారు. స్థానిక గ్రామ రైతులు అవసర నిమిత్తం ఒకటి ఆరా ట్రిప్పు ఇసుకను తొలుకుంటే ముక్కుపిండి డబ్బులు వసూలు చేసే అధికారులు, ఇంత దోపిడీ జరుగుతున్నా పట్టీపట్టనట్టు వ్యవహరించడం ఏమిటని ఎంపీపీ మండిపడ్డారు. ఇష్టానుసారంగా పూడిక తీయడం వలన ఆ ప్రాంతంలో నీటి నిల్వలు తగ్గడమే కాకుండా పక్కన ఉన్న పంట పొలాలకు, గ్రామాలకు నీటిని సరఫరా చేసే వాటర్ స్కీములకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నదని ఎంపీపీ అన్నారు. రీచ్ లో ఉన్న ఇసుకను పూడికతీతగా వర్ణించి అక్రమ రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నా వారి పట్ల కఠినంగా వ్యవహరించి, ప్రజలకు ఫ్రీ ఇసుకను స్వేచ్ఛగా అందించేలా చర్యలు చేపట్టాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంట గణిపినేని వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, చెరుకూరి బ్రహ్మయ్య, రాళ్లపాడు మాజీ సర్పంచ్ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

గ్రామాల్లో నీటి సమస్య పై దృష్టి సారించాయి -రాజకీయాలకతీతంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కృషి

ఎన్నికల సమయం లోనే రాజకీయాలు ఆ తరువాత ప్రజలకు భాద్యులం

నియోజకవర్గ అభివృద్దే తారక మంత్రం కావాలి -ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి





**గిద్దలూరు, పెన్ పవర్, జులై 16:**

ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలి తప్ప ఆ తరువాత పజాప్రతినిధులు గా రాజకీలకు అతీతంగా వెనుకబడినప్రాంతాల అభిరుద్దికి అందరం కంకణ బద్ధులం కావాలని మన ప్రాంతాల అభివృద్ధి తారకమంత్రం కావాలని గిద్దలూరు శాసన సభ్యుల ముత్తు ముల ఆశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారంనాడు రాచర్ల మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం రాచర్ల ఎంపిపి ఖాసింబి ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ సమావేశంలో ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు శాసన సభ్యులు మండల అభివృద్ధి కార్యాలయానికి చేరుకోగానే స్థానిక ప్రజాప్రతి నిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సర్వసభ సమావేశంలో వివిధ అంశాలు ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సమీక్షించారు. ప్రజా సమస్యలు అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఏవైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.రాచర్ల మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్ని శాఖల అధికారులు తమ సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజా ప్రతినిధులు రాజకీయాలను ప్రక్కన పెట్టి మన ప్రాంత అభివృద్ధి పట్ల దృష్టి సారింరించాలన్నారు రాజకీయాలు ఎన్నికల సమయంలోనే నన్నారు ప్రస్తుతం మనం ప్రజలకు భాద్యులమని పేర్కొంటూ సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షించి నాటి పరిస్కారానికి కృషిచేద్దా మన్నారు కూటమి ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కి కట్టుబడి ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ప్రకాశం జిల్లా ఎస్పీ..

ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ను ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన ప్రకాశం జిల్లా పోలీసు శాఖ..

ఎన్నికల సమయంలో ప్రజలు, పోలీసు యంత్రాంగం అందించిన సహకారం మరవలేను: జిల్లా ఎస్పీ..





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,16.**

ఇటీవల జరిగిన సాధారణ బదిలీల నేపథ్యంలో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోలీస్ లు అధికారులు,సిబ్బంది సంపూర్ణ సహకారం అందించడం వలన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించగలిగామని,పోలీస్ యంత్రాంగం సహకారాన్ని జిల్లా ఎస్పీ కొనియాడారు.శాంతి భద్రత, నేరాల నియంత్రణ,బందోబస్తు, ఎలక్షన్ సమయంలో సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించారని, దీనికి హోంగార్డు స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ వరకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ప్రతి ఒక్కరూ అంకిత భావం,నిబద్ధతతో మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించాలని,విధుల్లో ఎలాంటి సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించి ముందుకు సాగాలని, కొత్త చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచాలని ఆకాక్షించారు.బదిలీపై జిల్లా వదిలి వెళ్లినప్పటికీ ఎప్పుడు ఏ సాయం కావాలన్నా తన పరిధిలో చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.ఎన్నికల విధి నిర్వహణలో జిల్లా ఎస్పీ సహకారం, దిశానిర్దేశం మరువలేనిదని,పోలీస్ సిబ్బందికి సదా అండగా నిలిచి తమలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించారని, సిబ్బంది సంక్షేమానికి విశేష కృషి చేసారని ఎస్పీ ను పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కొనియాడారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్ )ఎస్ వి. శ్రీధర్ రావు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డీపీఓ ఏఓ సులోచన, డిఎస్పీలు కిషోర్ బాబు, రామరాజు, అశోక్ వర్ధన్, బాల సుందరం, పోలీస్ లీగల్ అడ్వైసర్ వేణుగోపాల్, సీఐలు, ఆర్ ఐలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమ తొలగింపును అడ్డుకోండి

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన యూనియన్ నాయకులు**



**పొన్నలూరు పెన్ పవర్ జులై 16**

జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమ తొలగింపును అడ్డుకోవాలని జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ తమీము అన్సార్యాకు వినతిపత్రం అందజేశారు. ఎలాంటి తప్పులు లేకున్నా కారణాలు లేకుండానే ఉద్యోగం నుండి తప్పుకోవాలని గ్రామాలలో అధికార పార్టీ నాయకులు ఒత్తిడి చేస్తున్నారని అర్జీలో పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటికే సగానికి పైగా ఫీల్డ్ అసిస్టెంట్లు రాజీనామాలు చేశారని, మిగిలిన వారు కూడా చేయాల్సిందేనని అంటున్నారని అన్నారు. 2006 సంవత్సరం నుండి ఈ పథకంలో అరకొర జీతాలతో పని చేస్తున్నామని, ఇప్పటికే చాలామంది 45 సంవత్సరాలకు పైబడి వయసు వారు ఉన్నారని అన్నారు. ఇలాంటి సమయంలో ఉద్యోగాలు తొలగిస్తే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని కలెక్టర్ ను వేడుకోవడం జరిగింది. ఇప్పుడు పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లలో చాలామందికి ఎఫ్ టి ఈ సౌకర్యం ఉందని వీరిని కూడా రాజీనామా చేయమని అటు నాయకులు, ఇటు మండల స్థాయిలో అధికారులు భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. గ్రామ స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్ ల పై రాజకీయ ఒత్తిడి లేకుండా చేయాలని, తమ ఉద్యోగాలను స్వేచ్ఛగా చేసుకునేలా చూడాలని కలెక్టర్ ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొప్పోలు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి పుల్లయ్య, కోశాధికారి ఐనంపూడి వీరబ్రహ్మయ్య , జానుబాబు, అద్దంకి వెంకట్రావు, బొజ్జ మల్లికార్జున, బిరుదుల కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లకు దాతలు చేయుత..





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,16.**

గత ప్రభుత్వంలో ఒంగోలు నగరంలో ఏర్పాటు చేసిన 4 అన్నా క్యాంటీన్ లను వైకాపా ప్రభుత్వం వచ్చాక జగన్ రెడ్డి అన్న క్యాంటీన్ లను పూర్తిగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టాడని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రభుత్వం చేత నడిపించేంత వరకు పేదల ఆకలి తీర్చేందుకు నగరంలోని 4 అన్నా క్యాంటీన్ వద్ద దామచర్ల జనార్ధన్ వారి స్వంత నిధులు మరియు దాతల సహకారంతో పునః ప్రారంభించడం జరిగిందని అన్నారు. దాతలు తమ వంతుగా ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారని,దీంతో గత 30 రోజులుగా ఒంగోలు నగరంలో వున్న 4 అన్నా క్యాంటీన్ ల వద్ద అన్నదానం నిర్విరామంగా కొనసాగుతూ చాలామంది పేదలకు జనార్ధన్ ఆకలి తీరుస్తున్నామని అన్నారు.మంగళవారం ఒంగోలు మహిళా పార్లమెంట్ అధ్యక్షులు రావుల పద్మజ 50,000 రూపాయలు,చేజర్ల సర్పంచ్ చాగంటి రవికుమార్ రెడ్డి 50,000,దేవారెడ్డి శరత్ బాబు 15,000 రూపాయలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ కు అందజేశారు.